# ప్రజాపక్షం జిల్లా అనుబంధం

హన్మకొండ, వరంగల్, జనగాం, మహబూబాబాద్, భూపాలపల్లి, ములుగు

మెదక్, సంగారెడ్డి, సిద్దిపేట

శుక్రవారం 27 | ఫిబ్రవరి, 2026 | పేజీలు :08


## గోదావరి పుష్కరాలకు అన్ని ఏర్పాట్లు



వివరాలు మెయిన్‌లో...

# ప్రాధాన్యతా రంగాలకు రుణాలు అందించడమే లక్ష్యం

### కలెక్టర్ రాహుల్ శర్మ, ఎమ్మెల్యే గండ్ర

**ప్రజాపక్షం/భూపాలపల్లి :** ఈ ఆర్థిక సంవత్సరంలో ప్రాధాన్యత రంగాలకు 2971.20 కోట్లు రుణాలు అందించడం లక్ష్యం కాగా డిసెంబర్ మాసం నాటికి 1937.21 కోట్ల రుణాలు అందించినట్లు జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ తెలిపారు. గురువారం ఐడిఓసి కార్యాలయంలో లీడ్ బ్యాంక్ ఆధ్వర్యంలో జిల్లా కన్సల్టేటివ్, జిల్లా స్థాయి రివ్యూ కమిటీ, జిల్లా స్థాయి ఇంప్లిమెంటేషన్ కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ కమిటీ సమావేశంలో నిర్దేశించిన లక్ష్యాల మేరకు రుణాలు మంజూరు చేయాలని బ్యాంకర్లకు సూచించారు. మున్సిపల్, గ్రామ పంచాయతీ పరిధిలో పనిచేస్తున్న పారిశుధ్య కార్మికులకు ఇన్సూరెన్స్ సౌకర్యం కల్పించేందుకు కార్యాచరణ తయారు చేయాలని సూచించారు. రుణ లక్ష్య సాధనలో మరింత ప్రగతి సాధించేందుకు బ్యాంకర్లు, అధికారులు సమన్వయంతో పని చేయాలని తెలిపారు. జిల్లాలో పంట రుణాలు, ఎం.ఎస్.ఎం.ఈ, హౌసింగ్, విద్య, వ్యవసాయ రుణాలను సమీక్షించారు. ప్రభుత్వ పథకాలు అమలులో లబ్దిదారులకు ఎలాంటి జాప్యం లేకుండా రుణాలు అందించాలని అన్నారు. ఆయా బ్యాంకుల్లో పెండింగ్ లో ఉన్న యూనిట్లను బ్యాంకు అధికారులను సంప్రదించి రుణ ప్రక్రియ పూర్తి చేయాలన్నారు. రికవరీ శాతాన్ని





పెంచేందుకు అధికారులు గ్రామ స్థాయిలో లబ్దిదారులకు అవగాహనా కార్యక్రమాలు చేపట్టాలన్నారు. ప్రభుత్వం ఇస్తున్న నిధులు బ్యాంకర్లు నీడలా చేయొద్దని అలా చేస్తే కఠిన చర్యలు తీసుకుంటామని తెలిపారు.

**రైతులకు సకాలంలో పంట రుణాలు అందించాలి**

ప్రాధాన్యత రంగాలతో పాటు రైతులకు సకాలంలో పంట రుణాలు అందించాలని భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్య నారాయణ రావు తెలిపారు. పంట రుణాలు చెల్లించిన రైతులకు తిరిగి రెన్యూవల్ చేయడం లేదని, ప్రభుత్వం ఇచ్చే ఆర్థిక సాయాన్ని ఆపుతున్నారని అన్నారు.రెన్యూవల్ కాకుండా ఇబ్బందులు పడే 100 మంది రైతులను చూపిస్తానని అసంతృప్తి వ్యక్తం చేశారు. గ్రామీణ ప్రాంతాల్లో రైతులు చాలా ఇబ్బందులు పడుతున్నారని, రుణాలు చెల్లించని వారికి అవగాహన కల్పించి వసూలు అయ్యేలా చర్యలు తీసుకోవాలని కానీ ఇబ్బందులకు గురిచేయొద్దని సూచించారు. బ్యాంకర్లు రుణాలు ఇచ్చి పుచ్చుకునే ధోరణితో ప్రజలు, రైతులతో మంచిగా ఉండాలని, అపుడే లావాదేవీలు బాగా జరుగుతాయని స్పష్టం చేశారు. మొండి కేసులు వివరాలు నాకు చెప్పండి నేను వసూలు చేసే బాధ్యత తీసుకుంటానని తెలిపారు. బ్యాంకర్లు రైతులను ఇబ్బంది పెట్టకుండా రిలేషన్ మెయింటైన్ చేయాలని సూచించారు. కొంతమంది బ్యాంకర్ల వల్ల మంచి రైతులు సైతం ఇబ్బంది పడుతున్నారని, సక్రమంగా చెల్లించని వారు మంచిగా రుణాలు తీసుకుంటున్నారని అన్నారు. ఈ ప్రాంతంలో డైరీ యూనిట్‌కు మంచి అవకాశం ఉందని, డైరీ యూనిట్ ఏర్పాటు కు రుణ సదుపాయం కల్పించాలని తెలిపారు.

ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ బుర్ర కొమురయ్య, ఆర్‌బిఐ ఎల్.డి.ఓ యశ్వంత్ సాయి, నాబార్డ్ డీడీఎం చంద్రశేఖర్, యూబీఐ డిజిఎం, టిజిబి ఆర్ ఎం, ఎల్.డి.ఎం. ఎ.తిరుపతి, జిల్లా అధికారులు, బ్యాంకు అధికారులు తదితరులు పాల్గొన్నారు.



## తొర్రూరు మున్సిపాలిటీ అభివృద్ధికి కృషి

### ఎంపికావ్య, ఎమ్మెల్యే యశస్వినిరెడ్డి,టిపిసిసి వైస్ ప్రెసిడెంట్ ఝాన్సీరెడ్డి

### బాధ్యతలు చేపట్టిన మున్సిపల్ చైర్మన్, వైస్ చైర్మన్

**ప్రజాపక్షం/తొర్రూరు :** అంచలంచెలుగా ఎంతో అభివృద్ధి చెందుతున్న తొర్రూరు మున్సిపాలిటీని మరింత అభివృద్ధి చేసి ఆదర్శ మున్సిపాలిటీగా తీర్చిదిద్దేందుకు కృషి చేస్తూ ప్రజల మన్ననలు పొందాలని ఎంపీ కడియం కావ్య, పాలకుర్తి ఎమ్మెల్యే మామిడాల యశస్వినిరెడ్డి, టీపీసీసీ వైస్ ప్రెసిడెంట్ హనుమాండ్ల ఝాన్సీరాజేందర్‌రెడ్డి అన్నారు. గురువారం తొర్రూరు మున్సిపల్ కార్యాలయంలో నూతనంగా ఎన్నికైన మున్సిపల్ చైర్మన్‌గా తూనం శ్రావణ్‌కుమార్, వైస్ చైర్మన్ సోమ రజిని రాజశేఖర్‌లు పదవీ బాధ్యతలు చేపట్టారు. ఈ సందర్భంగా నూతనంగా బాధ్యతలు చేపట్టిన వారిని ఘనంగా సన్మానించారు. అనంతరం ఈ కార్యక్రమంలో పాల్గొన్న ఎంపీ కడియం కావ్య, ఎమ్మెల్యే మామిడాల యశస్వినిరెడ్డి, టీపీసీసీ వైస్ ప్రెసిడెంట్ హనుమాండ్ల ఝాన్సీరాజేందర్‌రెడ్డిలు మాట్లాడుతూ కొత్తగా బాధ్యతలు చేపట్టిన మున్సిపల్ చైర్మన్, వైస్ చైర్మన్‌లు, కౌన్సిలర్లు బాధ్యతాయుతంగా పని చేసి సమస్యలు పరిష్కరించి ప్రజల మన్ననలు పొందాలన్నారు. పట్టణ కేంద్రంలోని వార్డుల్లో నెలకొన్న సమస్యలను ఎప్పటికప్పుడు పరిష్కరించే విధంగా కృషి చేయాలన్నారు. తొర్రూరు మున్సిపాలిటీని ఆదర్శ మున్సిపాలిటీగా తీర్చిదిద్దేందుకు కృషి చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.



## మంత్రి సీతక్కను సన్మానించిన తెలంగాణ గెజిటెడ్ ఆఫీసర్స్ అసోసియేషన్

**ప్రజాపక్షం/ములుగు:** దశాబ్దాల తమ చిరకాల కోరికను కాంగ్రెస్ ప్రభుత్వం నెరవేర్చిందని తెలంగాణ గెజిటెడ్ ఆఫీసర్స్ అసోసియేషన్ నేతలు తెలిపారు. ఉద్యోగులు పెన్షనర్లకు రూ.1.20 కోట్ల ప్రమాద బీమా వర్తింపజేయడంతో పాటు ఉద్యోగులకు పెన్షనర్లకు ఆరోగ్య పథకాన్ని రాష్ట్ర క్యాబినెట్ ఆమోదముద్ర వేయడం పట్ల హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా మేడారంలో మంత్రి సీతక్కను తెలంగాణ గెజిటెడ్ ఆఫీసర్స్ అసోసియేషన్ నేతలు పెద్ద సంఖ్యలో కలిసి కృతజ్ఞతలు తెలిపారు. ఉద్యోగులు పెన్షనర్లకు ప్రభుత్వం ప్రకటించిన ఆరోగ్య బీమా పథకాలు చరిత్రలో నిలిచిపోతాయని కొనియాడారు. 1998 వ్యాధులకు నగదు రహిత చికిత్సను పొందే విధంగా అవకాశం లభించడం నిజంగా వరమని ఇట్టి బిల్లు జారీ చేయడంతో పాటు క్యాబినెట్ సమావేశంలో పలు సానుకూల నిర్ణయాలను తీసుకోవడంతో కాంగ్రెస్ ప్రభుత్వం ఉద్యోగుల పక్షపాతి అని జిల్లా అధ్యక్షులు ఎం సంపత్‌రావు అన్నారు. అనంతరం మంత్రి సీతక్క చేతుల మీదుగా మహిళా దినోత్సవ గోడపత్రికను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు ఏం సంపత్‌రావు, సెక్రటరీ కందుల జీవన్ కుమార్, రాష్ట్ర జిల్లా నాయకులు ప్రకాష్ రెడ్డి, కె కొమురయ్య, దీపరెడ్డి, ఎం రాజు, రఫిక్, రాజేశ్వరరావు, డి రాజు, ప్రేమలత, సునీత, రహీం అహ్మద్, యశ్వంత్, దేవేందర్‌రావు, గెజిటెడ్ అధికారులు పాల్గొన్నారు.

## హత్యాయత్నం చేసిన వ్యక్తి రిమాండ్‌కు తరలింపు

**ప్రజాపక్షం / వేలేరు :** వేలేరు మండలంలోని ఎర్రబెల్లి గ్రామానికి చెందిన ధరావత్ రాజ్‌కుమార్ (30) సంవత్సరాలు అనే వ్యక్తిని అరెస్టు చేసి జైలుకు తరలించడం జరిగిందని ఎస్సై ఎ సురేష్ తెలిపారు.ఎస్సై వివరాల ప్రకారం అదే గ్రామానికి చెందిన మహిళపై రాజ్‌కుమార్ కొద్ది రోజులుగా లైంగిక వేధింపులకు పాల్పడుతూ తన కోరికను తీర్చాలని తీవ్రంగా ఒత్తిడి చేయడంతో అతని ప్రవర్తనను ఖండించిన మహిళ ఈనెల 24 న స్థానిక పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి అరెస్టు చేసి జైలుకు పంపించడం జరిగిందని

## పర్యావరణ పరిరక్షణకు మట్టి ప్రాత్రల ప్రాధాన్యం

**ప్రజాపక్షం/లింగాలఘణపురం:**పర్యావరణ పరిరక్షణకు మట్టి పాత్రల ప్రాధాన్యమని జాతీయ హరిత దళ జిల్లా కోఆర్డినేటర్ గౌసియా బేగం అన్నారు. మండలంలోని కస్తూర్బా గాంధీ బాలికల పాఠశాలలో జాతీయ సైన్స్ దినోత్సవ సందర్భంగా, మట్టి పాత్రల తయారీని వారు ఏర్పాటు చేశారు. అనంతరం గౌసియా బేగం మాట్లాడుతూ, ప్లాస్టిక్ వినియోగం వల్ల పర్యావరణ కాలుష్యం పెరిగి క్యాన్సర్ లాంటి వ్యాధులు వచ్చే అవకాశం ఉందని వారు పేర్కొన్నారు. ఆరోగ్యకర జీవన విధానానికి పర్యావరణ రక్షణకు మట్టి పాత్రల , వినియోగం ఉత్తమమని, వారు అన్నారు. మట్టి పాత్రల తయారీలో భాగంగా, విద్యార్థులు వీక్షించారు. ఇందులో భాగంగా, కస్తూర్బా గాంధీ ప్రిన్సిపాల్ మాట్లాడుతూ, ఎల్ అన్నపూర్ణ విద్యార్థుల్లో సృజనాత్మకంతో పాటు పర్యావరణం పై బాధ్యత పెంచుతాయని పాఠశాల విద్యార్థులు ప్రకృతి స్నేహపూర్వకంగా జీవనశైలి నీ అలవాటు చేసుకోవాలన్నారు. ఉపాధ్యాయులు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## లయన్స్‌క్లబ్ చేస్తున్న సేవలు మరువలేనివి

**ప్రజాపక్షం/జఫర్‌గడ్:** లయన్స్‌క్లబ్ చేస్తున్న సేవలు మరువలేనివని సర్పంచ్‌లు తాటికాయల మమత, గోపు సోమయ్యలు అన్నారు. లయన్స్‌క్లబ్ ఇంటర్నేషనల్ జఫర్‌గడ్ ఆధ్వర్యంలో మండలంలోని గ్రామగ్రామాన లయన్స్‌క్లబ్ ప్రెసిడెంట్ పూర్ణచందర్ ఆధ్వర్యంలో దుప్పట్ల పంపిణీలో భాగంగా సాగరం, తిడుగు గ్రామ పంచాయితిలోని సిబ్బందికి దుప్పట్లు పంపిణి చేయడం జరిగింది. లయన్స్‌క్లబ్ సెక్రటరీ యుగంధర్, క్లబ్ సభ్యులు రేవూరి రమేష్, శ్రీధర్, శ్రవణ్‌కుమార్, సోమేశ్వర్, ఉపసర్పంచ్‌లు, వార్డు మెంబర్లు, గ్రామస్థులు పాల్గొన్నారు.

## ఎస్‌పిఎం షెడ్డు నిర్మాణ పనుల పరిశీలన

**ప్రజాపక్షం/జఫర్‌గడ్:** స్టేషన్‌ఘనపూర్ పట్టణ కేంద్రంలోని 132 కేవీ సబ్ స్టేషన్ సమీపంలో నూతనంగా నిర్మిస్తున్న విద్యుత్ నియంత్రికల మరమ్మత్తు కేంద్రం నిర్మాణ పనులను ఘనపూర్ ఏడీఈ పాల్వాయి రణధీర్‌రెడ్డితో కలిసి ఘనపూర్ ఆపరేషన్ డీఈ బి సారయ్య పరిశీలించడం జరిగింది. పనులను త్వరగా పూర్తి చేసి ఇవ్వాలని సంబంధిత గుత్తేదారును ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఘనపూర్ టౌన్ ఏఈ శంకర్, గుత్తేదార్ రఘురెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

# కెయులో విధాత సినిమా పోస్టర్ ఆవిష్కరణ



**ప్రజాపక్షం/కేయూ క్యాంపస్ :** సామాజిక స్ఫూర్తినిచ్చే చిత్రాలను ప్రజలు అక్కున చేర్చుకొని ఆదరించాలని కాకతీయ విశ్వవిద్యాలయం పాలకమండలి సభ్యులు ఆచార్య బానోత్ సురేష్ లాల్ అన్నారు. కాకతీయ విశ్వవిద్యాలయంలోని అర్థశాస్త్ర విభాగం ప్రాంగణంలో విధాత సినిమా పోస్టర్ ను తెలుగు వెలుగు సాహితీ వేదిక రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ పొడిచెట్టి విష్ణువర్ధన్ తో కలిసి సురేష్ లాల్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా సురేష్ లాల్ మాట్లాడుతూ తెలుగు వెలుగు సాహితీ వేదిక జాతీయ అధ్యక్షులుగా కొనసాగుతున్న డాక్టర్ అప్పినపల్లి భాస్కరాచారి పలు సామాజిక కార్యక్రమాలు నిర్వహిస్తూనే బడుగు బలహీన వర్గాల ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలపై చిత్రాన్ని నిర్మించాలనే ఆలోచనతో ఆయన స్వీయ దర్శకత్వంలో నిర్మించిన సినిమానే విధాత అని, ఈ చిత్రాన్ని ప్రజలు,యువత అందరించి విజయవంతం చేయాలని కోరారు .సమాజంలో అన్యాయాలను ఎదిరిస్తూ బలహీన వర్గాల పక్షాన నిలబడే ఒక యోధుడి కథాంశంతో ఈ చిత్రాన్ని తెరపైకి తీసుకొస్తున్నారని, సామాజిక స్ఫూర్తినిచ్చే సినిమా విధాత అని, మార్చి మాసంలో విడుదలయ్యే విధాత చిత్రాన్ని ప్రేక్షకులు ఆదరించాలన్నారు. విధాత చిత్రం విజయవంతానికి మీడియా మిత్రులు కూడా సహకరించాలన్నారు. కార్యక్రమంలో తెలుగు వెలుగు సాహితీ వేదిక జాతీయ చైర్మన్ పోలోజు రాజ్ కుమార్ ఆచార్యులు,బిఆర్ఎస్ విద్యార్థి జెఏసి నాయకులు, అర్థశాస్త్ర విభాగం అధ్యాపకులు డాక్టర్ బొల్లికొండ వీరేందర్,డాక్టర్ సుద్దాల విద్యాసాగర్,రచయిత వేముల తిరుపతిరెడ్డి,విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## విద్యాభివృద్ధికి ప్రభుత్వం కృషి: ఎమ్మెల్యే యశస్వినిరెడ్డి



**ప్రజాపక్షం/పాలకుర్తి:** రాష్ట్రంలో సిఎం రేవంత్‌రెడ్డి ప్రజాపాలనలో విద్యాభివృద్ధికి అహర్నిశలు కృషి చేస్తున్నట్లు ఎమ్మెల్యే మామిడాల యశస్వినిరెడ్డి అన్నారు. గురువారం మండల కేంద్రంలోని ప్రాథమికోన్నత పాఠశాలలో ఇన్ఫోసిస్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో పాఠశాలలకు కంప్యూటర్లను ఎంపీ కడియం కావ్య, పిసిసిఉపాధ్యక్షురాలు ఝాన్సి రెడ్డిలతో కలిసి ఎమ్మెల్యే పంపిణి చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పాలకుర్తి విద్యా చరిత్రలో సరికొత్త అధ్యాయనానికి ఇన్ఫోసిస్ ఫౌండేషన్ సరికొత్త అధ్యయనాన్ని సృష్టించినట్లు ఆమె చెప్పారు. ప్రభుత్వ పాఠశాల విద్యార్థుల రేపటి ఉజ్వల భవిష్యత్ కోసం ప్రభుత్వ పాఠశాలలకు 50 కంప్యూటర్లను విరాళంగా అందజేసి, ఇన్ఫోసిస్ ఫౌండేషన్ అందరికీ ఆదర్శంగా నిలాచారన్నారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటి చైర్ పర్సన్ మంజుల భాస్కర్, త హసీల్దార్ సరస్వతి, ఎంపీడీవో వేదవతి, ఎంఈవో పోతుగంటి నర్సయ్య, ఇన్ఫోసిస్ ప్రతినిధులు నాగరాజు, స్వాతి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు రాపాక సత్యనారాయణ, మం డల కాంగ్రెస్ అధ్యక్షుడు గిరగాని కుమారస్వామి, పాఠశాల హెచ్‌ఎం శ్రీనివాస్, సర్పంచ్ విజయ, ఉప సర్పంచ్ కిరణ్, వార్డు సభ్యులు, ఉపాధ్యాయ బృందం, ఏఏపి చైర్మన్ శ్రీలత, హెచ్‌ఎంలు, విద్యార్థులు పాల్గొన్నారు.

## పరీక్షలకు 15,209 మంది విద్యార్థులు హాజరు



**ప్రజాపక్షం/సంగారెడ్డి:** జిల్లాలో నిర్వహిస్తున్న ఇంటర్మీడియట్ పబ్లిక్ పరీక్షల్లో భాగంగా గురువారం ద్వితీయ సంవత్సరం తెలుగు, హింది, ఉర్దూ సంస్కృత భాషా పేపర్ల పరీక్షలు ప్రశాంతంగా సజావుగా జరిగాయని జిల్లా ఇంటర్మీడియట్ విద్యాధికారి గోవిందరామ్ తెలిపారు. మొత్తం 15.,515 మంది విద్యార్థులకు గాను 15,209 మంది విద్యార్థులు హాజరయ్యారు. వీరిలో జనరల్ కోర్సుకు చెందిన 14,296 మంది వృత్తి (వొకేషనల్) కోర్సుకు చెందిన 913 మంది విద్యార్థులు హాజరైనారని తెలిపారు. మొత్తం 306 మంది విద్యార్థులు గైరాజరయ్యారని అందులో జనరల్ కోర్సుకు చెందిన 259 మంది వృతి కోర్సుకు చెందిన 47 మంది విద్యార్థులు ఉన్నారని పేర్కొన్నారు. మొత్తం హాజరు శాతం 98.03 నమోదైందని ఎటువంటి మాల్ ప్రాక్టిస్ కేసులు నమోదు కాలేదని ఆయన తెలిపారు. పరీక్షల నిర్వహణను పర్యవేక్షించేందుకు కన్వీనర్ డిఐఈఓ 2 పరీక్ష కేంద్రాలను , డీఈసీ సభ్యులు 11 కేంద్రాలను ,హచ్‌పిసీ సభ్యులు 5 కేంద్రాలను ఫ్లయింగ్ స్క్వాడ్లు 14 కేంద్రాలను ,సిట్టింగ్ స్క్వాడ్లు 8 కేంద్రాను తనిఖీ చేసినట్లు గోవింద్‌రామ్ తెలిపారు.

# నేడు సర్పంచ్‌లకు కో-ఆర్డిషన్ సమావేశం




**ప్రజాపక్షం/రేగోడు :**రేగోడు నూతనంగా ఎన్నికైన గ్రామ సర్పంచ్ లకు రేగోడ్ మండల పరిషత్ కార్యాలయంలో శుక్రవారం ఉదయం 11 గంటలకు కోఆర్డినేషన్ సమావేశం నిర్వహిస్తున్నట్లు ఎంపీడీవో సీతారావమ్మ తెలిపారు గ్రామాల్లో జరుగుతున్న అభివృద్ధి తాగునీటి ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం ఉపాధి పనుల పై చర్చించడం జరుగుతుందని అన్నారు సంబంధిత అధికారులతో పాటు గ్రామ కార్యదర్శిలు హాజరు కావాలని తెలిపారు.

## వేసవికి ముందే నీటి కష్టాలు

**ప్రజాపక్షం/రేగోడు :**రేగోడు లో వేసవిరి ముందే తాగునీటి ఇబ్బందులు పడుతున్నారు రేగోడ్ మండలానికి మిషన్ భగీరథ తాగునీరు సరఫరా అవుతున్న పైప్ లైన్ లీకేజీలతో తాగునీటి ఇబ్బందులు ఎడుతున్నారు దీంతోపాటు కస్తూర్బా విద్యాలయం హాస్టల్ మోడల్ పాఠశాల నీటి ఇబ్బంది ఏర్పడింది రేగోడ్ వద్ద పైప్ లైన్ పగిలి పోవడంతో సరఫరా నిలిచిపోయిందని పైప్ లెన్ బాగు చేయడం జరిగిందని మిషన్ భగీరథ సిబ్బంది తెలిపారు

## మండల పార్టీ అధ్యక్షుడికి పరామర్శ

**ప్రజాపక్షం/సంగారెడ్డి :**గచ్చిబౌలి హైదరాబాద్‌లోని ఒక ప్రైవేట్ ఆసుపత్రిలో అనారోగ్యంతో చికిత్స పొందుతున్న సదాశివపేట మండల పార్టీ అధ్యక్షులు పెద్ద గొల్ల అంజనేయులును స్థానిక శాసన సభ్యులు చింతా ప్రభాకర్ పరామర్శించారు. ఎమ్మెల్యే పెద్ద గొల్ల అంజనేయులు కుటుంబ సభ్యులకు ఆధైర్యపడవద్దని ధైర్యంగా ఉండాలని ధైర్యం చెప్పారు భగవంతుని దయవలన త్వరగా కోలుకోవాలని ఆకాక్షించారు .

## పాఠశాల ప్రహారీ గోడ నిర్మాణానికి శంకుస్థాపన



**ప్రజాపక్షం / వేలేరు :** వేలేరు మండలకేంద్రంలోని ప్రభుత్వ పాఠశాలల ప్రహారి గోడ నిర్మాణానికి గురువారం గ్రామసర్పంచ్ బిల్ల యాదగిరి శంకుస్థాపన చేశారు.ఈసంధర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల ప్రహారి గోడలేక విద్యార్థులు అసౌకర్యానికి గురౌతున్నారని పాఠశాల ఉపాధ్యాయులు,గ్రామస్తులు తెలియజేయగా స్థానిక ఎంఎల్ఏ కడియం శ్రీహరి దృష్టికి తీసుకెల్లగా తన నిధుల నుండి రూ,22 లక్షల మంజూరు చేయగా శంకుస్థాపన స్థాపన చేయడం జరిగిందని తెలిపారు అలాగే త్వరలోనే మండల కాంప్లెక్స్ నిర్మాణంతో పాటు డ్రైనేజి వ్యవస్థను కూడా ఏర్పాటు చేయడం జరుగుతోందని తెలిపారు కార్యక్రమంలో గ్రామసర్పంచ్ బిల్ల యాదగిరి,ఉపసర్పంచ్ కోడూరి శ్రీకర్,పిఆర్ఎఇ రూపావతి,ఎపిఒ విజయ,గ్రామపంచాయితీ కార్యదర్శి రవి,పాఠశాలల ప్రధానోపాధ్యాయులు సత్తయ్య,లీలాబాయి,శాలపల్లి సర్పంచ్ కూరపాటి అశోక్,లోక్యతండ సర్పంచ్ సాంబయ్య,మాజీసర్పంచ్ మాధవరెడ్డి,మండలసమాఖ్యఅధ్యక్షురాలు ఆల్ల రేణుక,రిటైర్డ్ ప్రధానోపాధ్యాయుడు గౌరిశెట్టి రాజన్న,వార్డు సభ్యులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే నవీన్ యాదవ్‌ను కలిసిన మాలోతు రామన్న నాయక్



**ప్రజాపక్షం/బచ్చన్నపేట:** జూబ్లిహిల్స్ ఎమ్మెల్యే వి నవీన్ యాదవ్‌ను లంబాడి హక్కుల పోరాట సమితి రాష్ట్ర నాయకులు మర్యాదపూర్వకంగా కలిశారు. గురువారం యూసుఫ్‌గూడలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో లంబాడి హక్కుల పోరాట సమితి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మాలోతు రామన్న నాయక్, పూలపల్లి శ్యామ్ సుందర్ యాదవ్ ఎమ్మెల్యేను కలిసి పుష్పగుచ్ఛం అందజేశారు. ఈ కార్యక్రమంలో పలువురు కార్యకర్తలు, నాయకులు పాల్గొన్నారు.

## ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలు పూర్తి :డిఇ

**ప్రజాపక్షం/బచ్చన్నపేట:** మండలంలోని ఆయా గ్రామాలలో మంజూరైన ఇందిరమ్మ ఇండ్ల లబ్దిదారులు త్వరితగతిన నిర్మాణాలు పూర్తి చేయాలని జనగామ గృహ నిర్మాణ శాఖ డీఈ బజరంగ్ లాల్ సూచించారు. గురువారం బచ్చన్నపేటలో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలను ఆయన పరిశీలించారు. అన్ని గ్రామాలలో నిర్మాణాలను లబ్ధిదారులు పూర్తి చేయాలన్నారు. బిల్లులు పెండింగ్ లేకుండా చ్యలు తీసుకుంటున్నామన్నారు. ఈ కార్యక్రమంలో పంచాయితి కార్యదర్శి అనిల్ రాజ్, బిల్ కలెక్టర్లు , అశోక్, జీపీ సిబ్బంది పాల్గొన్నారు.

## మిషన్ భగీరథ నీటి సరఫరాకు నేడే అంతరాయం

**ప్రజాపక్షం/సంగారెడ్డి :** పోతిరెడ్డి పల్లి చౌరస్తా వద్ద ఆరులైన్ల రోడ్డు విస్తరణ పనులలో భాగంగా మిషన్ భగీరథ పైపులను షిఫ్టింగ్ చేస్తున్న కారణంగా సంగారెడ్డి మున్సిపల్ పరిధిలో కొన్ని ప్రాంతాలకు వీటి ద్వారా అందించే నీటి పరఫరాలో అంతరాయం ఏర్పడుతుందని మున్సిపల్ కమీషనర్ శ్రీనివాస్ రెడ్డి తెలిపారు. ఈ నెల 27న సంగారెడ్డిలోని రెవెన్యూ కాలనీ ఆహ్మద్ నగర్, సాయినగర్, చైతన్యపురి, విజయనగర్, తారా కళాశాల , ఓడిఎఫ్, విద్యానగర్, మాంజీరా హాస్పటల్, కొల్హాపూర్ రోడు ,సండే మార్కెట్, ఎం.ఐ.జి విద్యానగర్, సాయినగర్ ఎక్స్ రోడు, కిష్టయ్య, గూడెం, ,ఆదర్శనగర్, ప్రాంతాల్లో ఒక రోజు పాటు నీటి సరఫరాలో అంతరాయం ఉంటుందన్నారు. తిరిగి ఈ నెల 28 వ తేదిన యథావిధిగా మిషన్ భగీరథ నీటిని సరఫరా చేయడం జరుగుతుందని కమిషనర్ వెల్లడించారు. పట్టణ ప్రజలు ఈ విషయాన్ని గమనించి సహకరించాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

# గ్రామంలో తాగునీటి సమస్య రాకుండా చూడాలి: సర్పంచ్



ప్రజాపక్షం/కాళేశ్వరం:జయశంకర్ భూపాలపల్లి జిల్లాలోని కాళేశ్వరం క్షేత్రంలో రానున్న వేసవికాలాన్ని దృష్టిలో పెట్టుకొని గ్రామంలో నీటి సమస్య తలెత్త కుండా ఉండేలా మిషన్ భగీరథ వాటర్ ట్యాంకులను గురువారం కాళేశ్వరం ర్పంచ్ వెన్నపురెడ్డి మోహన్ రెడ్డి పర్యవేక్షిం చారు. లీకేజీలతో పాటు మరమ్మతులు ఏమైనా ఉంటే ఆయా పనులను వెంటనే చేపట్టాలని సిబ్బందికి సూచించారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ చెమ్మల సుధీర్ కుమార్, మిషన్ భగీరథ ఏఈ నరేష్, పంచాయతీ కార్యదర్శి సత్యనారాయణ, హెల్పర్లు శంకర్, బండి శ్రీను గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# నూతన వధూవరులను ఆశీర్వదించిన బిఆర్ఎస్ నాయకులు

ప్రజాపక్షం/రాయపర్తి:రాయపర్తి మండలం మహబూబ్‌నగర్ గ్రామానికి చెందిన బిఆర్ఎస్ గ్రామ పార్టీ అధ్యక్షులు లక్కం కుమార్ కూతురు హారిక హరీష్, మైలారం గ్రామానికి చెందిన తాళ్ళ నర్సిం హారెడ్డి కుమారుడు అశోక్‌రెడ్డి సుష్మిత, శివ రాంపురం గ్రామానికి చెందిన బోరిగం సుధాకర్ కూతురు సుప్రియ విష్ణు కుమా ర్‌ల వివాహ వేడుకలలో గురువారం బిఆర్ ఎస్ జిల్లా నాయకులు పరుపాటి శ్రీనివాస్ రెడ్డి పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వ దించారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎ స్ మండల పార్టీ ప్రధాన కార్యదర్శి పూస మ ధు, మండల పార్టీ అధికార ప్రతినిధి తాళ్లప ల్లి సంతోష్‌గౌడ్, లేతాకుల రంగారెడ్డి, బొమ్మరబోయిన మహేష్, చెడుపాక కుమా ర్, గజవెల్లి ప్రసాద్, సంకినేని ఎల్లస్వామి, కో లా సంపత్, ఐత రాజు, పాల్గొన్నారు.

# బాధితుడికి శ్రీనివాస్‌రెడ్డి పరామర్శ



ప్రజాపక్షం/రాయపర్తి:మండల కేంద్రానికి చెందిన బిఆర్ఎస్ పార్టీ మండల నాయ కులు పోగులకొండ వేణు ఇటీవల అనారో గ్యంతో హాస్పటల్‌లో చికిత్స తీసుకొని ఇంటి వద్ద విశ్రాంతి తీసుకుంటుండగా ఆయనను గురువారం ఎస్ఆర్ఆర్ ఫౌండే షన్ చైర్మన్, బిఆర్ఎస్ పార్టీ జిల్లా నాయ కులు పరుపాటి శ్రీనివాస్‌రెడ్డి పరామర్శించి ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. బిఆర్ఎస్ పార్టీ మండల ప్రధాన కార్యదర్శి పూస మధు, లేతాకుల రంగారెడ్డి, మాజీ ఎంపిటిసి ఐత రాంచందర్, సంకినేని ఎల్ల స్వామి, ఎండి అక్బర్, ఎనగందుల యాద గిరి, బల్లెం యాదగిరి, ఉబ్బని సింహాద్రి, మహేందర్, ఐత సతీష్, పాల్గొన్నారు.

# కొడవటంచ జాతర బ్రహ్మోత్సవాలు ప్రారంభం

### సూర్య భగవాన వాహన సేవ ఊరేగింపును ప్రారంభించిన ఎమ్మెల్యే గండ్ర



ప్రజాపక్షం/భూపాలపల్లి/రేగొండ :భూపాలపల్లి నియోజ కవర్గం రేగొండ మండలం కొడవటంచ జాతర బ్రహ్మోత్స వాలు గురువారం అత్యంత భక్తిశ్రద్ధలతో ప్రారంభమయ్యా యని భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు తెలిపారు. ముందుగా ఎమ్మెల్యే శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి దేవాలయంలో నిర్వహించిన సూర్య భగవాన వాహన సేవ ఊరేగింపు కార్యక్రమాన్ని ఘనంగా అయన ప్రారంభిం చారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, కోరిన కోరికలు తీర్చే మహిమ గల్గ దేవుడు శ్రీ కొడవటంచ లక్ష్మి నరసింహస్వామి అని కొనియాడారు. జాతర మహోత్స వాలు భక్తిశ్రద్ధలతో, వైభవంగా జరుగుతాయని, భక్తులు అధిక సంఖ్యలో హాజరై స్వామివారి ఆశీస్సులు పొందాలని కోరారు.అనంతరం ఆర్య వైశ్యులు ఏర్పాటు చేసిన వాసవి ఆర్య వైశ్య నిత్యాన్న సత్రంను ప్రారంభించి భక్తులకు అన్న దానం సేవలు ప్రారంభించారు. తదుపరి రాయపల్లి గ్రామంలో బత్తిన అనిత చెందిన నూతన ఇందిరమ్మ ఇల్లు గృహప్రవేశ కార్యక్రమానికి హాజరై ప్రారంభించి శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్ర మంలో ఎమ్మెల్యే గారి వెంట భూపాలపల్లి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ గూటోజు కిష్టయ్య, కొడవటంచ ఆలయ చైర్మన్ నాయినేని సంపత్ రావు, మండల అధ్య క్షులు ఇప్పకాయల నర్సయ్య తదితరులు పాల్గొన్నారు.

# 28న రెడ్యానాయక్ తండాలో పౌర హక్కుల దినోత్సవం

ప్రజాపక్షం/నెక్కొండ:రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు ప్రతి నెల చివరి రోజున మండలంలోని ఏదో ఒక గ్రామంలో నిర్వహించే పౌర హక్కుల దినోత్సవం ఈ నెల 28న రెడ్యా నాయక్ తండాలో నిర్వహించనున్నట్లు తహసీల్దారు రాజ కుమార్ ఒక ప్రకటనలో తెలిపారు. ఈ కార్యక్రమంలో బడుగు, బలహీన వర్గాలకు ప్రభుత్వం, న్యాయవ్యవస్థ కల్పించిన హక్కులపై అవగాహన కల్పించడం ప్రధాన లక్ష్యమని పేర్కొన్నారు. వివిధ శాఖల అధికారులు హాజరై తమ తమ శాఖల ద్వారా అమలవుతున్న సంక్షేమ పథ కాలు, చట్టపరమైన రక్షణలు, లభ్యమయ్యే సదుపాయాల వివరాలను ప్రజలకు వివరించనున్నారు. ప్రజలు తమ సమస్యలను నేరుగా అధికారుల దృష్టికి తీసుకురావడానికి ఇది మంచి వేదికగా ఉపయోగించుకోవాలని తహసీల్దారు సూచించారు.

అన్ని శాఖల అధికారులు తప్పనిసరిగా హాజరై బడుగు, బలహీన వర్గాల అభ్యున్నతికి ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలను వివరించాలని కోరారు. పౌర హక్కుల దినో త్సవం సామాజిక న్యాయం సాధనలో ఒక ముఖ్యమైన కార్యక్రమంగా నిలుస్తుందని స్థానికులు అభిప్రాయపడుతు న్నారు.

# బాలికల ఆరోగ్య రక్షణకు హెచ్‌పివి టీకా..

### అలంకానిపేటలో అవగాహన సదస్సు



ప్రజాపక్షం/నెక్కొండ:14 సంవత్సరాలు నిండిన బాలికలకు ప్రభుత్వం ప్రవేశపెట్టిన హెచ్‌పివి(హ్యూమన్ పాపిల్లోమా వైరస్) టీకా కార్యక్రమంపై అలంకానిపేట ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో గురువారం అవగాహన సదస్సు నిర్వహించారు. గర్భాశయ ముఖ క్యాన్సర్‌ను ముందుగానే అరికట్టేందుకు ఈ టీకా దోహదపడుతుందని వైద్యాధికారులకు వివరించారు. ఈ నెల 28 నుండి ప్రారంభం కానున్న ఈ నూతన టీకా కార్యక్రమంపై ప్రజల్లో ఉన్న అపోహలను తొలగించేం దుకు జిల్లా వైద్యాధికారి ఆదేశాల మేరకు వైద్యాధికారులు డాక్టర్ అర్చన, డాక్టర్ అఖిల్ ఆధ్వర్యంలో వైద్య సిబ్బంది, ఆశా కార్యకర్తలు, ప్రభుత్వ ఉపాధ్యాయులు, అంగన్‌వాడీ టీచర్లకు ప్రత్యేక సదస్సు ఏర్పాటు చేశారు. ఈ సంద ర్భంగా వారు మాట్లాడుతూ హెచ్‌పివి టీకా బాలికలను గర్భాశయ ముఖ క్యాన్సర్ నుండి రక్షించడమే కాకుండా, క్యాన్సర్‌కు అనుబంధంగా వచ్చే కొన్ని ఇతర వ్యాధులను కూడా నివారించగలదని తెలిపారు. గ్రామ స్థాయిలో ప్రజ లకు సరైన అవగాహన కల్పించి టీకా కార్యక్రమాన్ని విజ యవంతం చేయడంలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. టీకా వేయించుకోవడంపై ఎలాంటి అనుమానాలు అవసరం లేదని, ఒక వేళ సందే హాలు ఉంటే సమీప వైద్యులను సంప్రదించాలని సూచిం చారు. ఈ కార్యక్రమంలో వైద్య సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# వైభవంగా మరకత వారాహి, సుబ్రహ్మణ్యేశ్వర ప్రతిష్టాపన



ప్రజాపక్షం/ఖిలా వరంగల్:రత్నగర్భ గణ పతి దేవాలయంలో వేద మంత్రోచ్చర ణలు..అశేష భక్తజన వారాహి అమ్మ నామ స్మరణల నడుమ మరకత శ్రీ వారాహి, శ్రీ సుబ్రహ్మణ్యేశ్వర స్వామి ప్రతిష్టాపన శ్రీ రత్న గర్భ గణపతి దేవాలయంలో అంగ రంగ వైభవంగా కన్నుల పండగగా జరి గింది. దయానంద కాలనీలోని శ్రీ రత్న గర్భ గణపతి దేవాలయంలో ఆలయ అభివృద్ధి కమిటీ ఆధ్వర్యంలో అర్చకులు కురవి రాజే శ్వర శర్మ, తాండ్ర నాగేంద్ర శర్మ, కాళేశ్వరం సుమన్ శర్మలు మూలమంత్ర హవనం, యంత్ర విగ్రహ ప్రతిష్టా పన, ప్రాణప్రతిష్ట, దృష్టిగుమ్మం, బలిహరణ, పూర్ణాహు తాః చేశారు. అశేష భక్తుల శ్రీ వారాహి అమ్మ నామ స్మర ణల మధ్య మరకత శ్రీ వారాహి, సుబ్రహ్మణ్యేశ్వర స్వామి ప్రతిష్ట చేశారు. అలాగే ధ్వజ స్తంభ ప్రతిష్ట, అంజనేయ, నవగ్రహ పునః ప్రతిష్ట నిర్వహించారు. ఆలయ అభివృద్ధి కమిటీ అధ్యక్షుడు దొడ్డ పోలయ్య, కార్యదర్శి ధనికుల రాంబాబు, కోశాధికారి కంతేటి హరికృష్ణ, ఉపాధ్యక్షుడు కె వెంకటేశ్వర్లు, సంయుక్త కార్యదర్శి కె శ్రీనివాస్, కార్యవర్గ సభ్యులు ఎం నరసింహారావు, ఉప్పుల శ్రీనివాస్ కుటుంబ సమేతంగా శ్రీ వారాహి, శ్రీ సుబ్రహ్మణ్యేశ్వర స్వామిలకు విశేష పూజలు అమ్మవారి ఆశీర్వాదం పొందారు. అలాగే గైతం నాయకు, అవినాష్ నాయకు, విజయ్ ఫణిరాజ్, పిసిసి కార్యదర్శి మీసాల ప్రకాష్, సునీల్ తదితరులు పాల్గొ న్నారు. ఈ కార్యక్రమాలకు లక్ష రూపాయల పైన అందజే సిన దాతలకు మహా ఆశీర్వాదంతో పాటు మరకత గణప తిని ఆలయ అభివృద్ధి కమిటీ అందజేసింది. వరంగల్ నగ రంలోని వివిధ ప్రాంతాల నుండి వందలాది భక్తులు ఈ కార్యక్రమంలో పాల్గొని అన్న ప్రసాదం స్వీకరించారు.

# సేవాలాల్ జయంతి వేడుకలకు ఎమ్మెల్యేకు ఆహ్వాన పత్రం



ప్రజాపక్షం/భూపాలపల్లి:ఫిబ్రవరి 28న బంజారా ల ఆరాధ్య దైవమైన సంత్ శ్రీ సేవాలాల్ మహారాజ్ 287 వ జయంతి కి రావాలని భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు, జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ, జిల్లా ఎస్పీ సిరి శెట్టి సంకీర్త్ లకు సేవాలాల్ ఉత్సవ కమిటీ అధ్యక్షులు గుగులోత్ సంతోష్ నాయక్, సేవాలాల్ ఉత్సవ కమిటీ గౌరవ అధ్యక్షులు ఇస్లావత్ దేవన్ నాయక్ లు ఆహ్వాన పత్రికను అందజేశారు. అదేవిధంగా జిల్లా రెవిన్యూ అధికారి పోరిక హరికృష్ణ, ఎస్ఈ మల్చూర్ నాయక్, భూపాలపల్లి తహసీల్దార్ శ్రీనివాసులు, జెనకో అధికారు లకు ప్రత్యేక ఆహ్వాన ప్రతిక అందజేశారు. ఈ కార్యక్రమంలో సేవాలాల్ ఉత్సవ కమిటీ అధ్యక్షులు గుగులోత్ సంతోష్ నాయక్, సేవాలాల్ ఉత్సవ కమిటీ గౌరవ అధ్యక్షులు ఇస్లావత్ దేవన్ నాయక్, ఉపాధ్యక్షులు నంగవత్ భాస్కర్ నాయక్,కోశాధికారి భూక్యా సురేష్ నాయక్, సహాయ కార్యదర్శి బానోత్ నరేష్ నాయక్, కౌన్సిలర్ ఇస్లావత్ రాజు నాయక్,బానోత్ మహేశ్వర్, గద్దం రాజు నాయక్, రాహుల్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

# శ్రీ నాగులమ్మ మహా జాతర వాల్ పోస్టర్ ఆవిష్కరణ

ప్రజాపక్షం/మంగపేట:మండలంలో వాగొడ్డు గూడెం గ్రామ ప రిధిలో వెలసిన గిరిజన దేవత మూర్తి శ్రీ నాగులమ్మ మహా జాతర వాల్ పోస్టర్ ను బుధవారం శ్రీ నాగులమ్మ ఆలయంలో ఆలయ మే నేజింగ్ ట్రస్ట్ ప్రధాన పూజారి బాడిశ రామ కృష్ణ స్వామిజి వద్దేల పూజరులు గిరిజన సంప్రదాయబద్ధంగా ఆవిష్క రించారు శ్రీ నా గులమ్మ ఆలయ ప్రధాన పూజారి రామకృష్ణ స్వామిజి మాట్లాడుతు ఈ మహా జాతర మార్చి 3 నుంచి 7 వరకు అంగరంగ వైభవంగా జరుగుతుందని మర్చి 3 న మండే మెలుగు 4న యెర్రెట్టల గుట్ట నుండి సదాలమ్మ గండోరె గుట్ట నుండి నాగులమ్మ తల్లి రాక అనంతరం గోదావరి పుణ్య స్నానాలు 5న పొలమాకు ఒర్రె నుండి కంకవణం (వనదేవ) రాజుపేటలో ఎదుర్కోలు రాత్రి 11:35 శ్రీ నాగులమ్మ తల్లి పగిడిద్ద రాజుల కళ్యాణం తెల్లవారు జామున 3.30 లోక కళ్యాణం కొరకు అగ్ని గుండంలో నడవడం 6 న అమ్మ వారికి మొక్కులు చెల్లించుట 7 న అమ్మ వార్లు తిరిగి వన ప్రవేశం ఉంటుందని ఆలయ ప్రధాన పూజారి తెలిపారు. ఈ కార్యక్రమంలో వద్దెలు సోడి సత్యం,కుర్సం పుల్లయ్య మడకం రమేష్ పూజారులు కొమరం ధనలక్ష్మి, డి శీను ఈసం సమ్మక్క కట్టం సమ్మక్క కుర్సం వీరమ్మ కుర్సం పుల్లయ్య లక్ష్మి,సోడి శివ నాగేశ్వరి మడకం సుప్రజ కుర్సం సౌందర్య మడకం సంధ్య,చోళం కళ్యాణి కొర్స సవిత మడకం నాగమణి చౌలం శాం, గామస్తులు కుర్సం విష్ణుమూర్తి, చౌలం వెంకటేశ్వర్లు, కొమరం మాధవ రావు,బాడిశ శ్రావణ కుమార్ కొర్స వెంకటేశ్వర్లు ,గట్టుపల్లి అర్జున్, కొమరం రవికుమార్, ఇందారపు రమేష్, మునిగల నరేష్ పాల్గొన్నారు.

# రోడ్డు ప్రమాదంలో యువకుడు మృతి..

ప్రజాపక్షం/భూపాలపల్లి :భూపాలపల్లి పట్టణంలో రాత్రి జరిగిన రోడ్డు ప్రమాదంలో యాదవ కాలనీకి చెందిన సురిమిండ్ల నయన్ (29) అనే యువకుడు తీవ్ర గాయాలతో చికిత్స పొందుతూ మృతి చెందినట్లు భూపాలపల్లి సిఐ డి.నరేష్ కుమార్ తెలిపారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం ద్విచక్ర వాహనంపై వెళ్తున్న సమయంలో మరో బైక్ వేగంగా నిర్లక్ష్యంగా ఢీకొనడంతో ప్రమాదం జరిగినట్లు తెలిపారు.గాయపడిన వ్యక్తిని ఆసుపత్రికి తరలించగా, చికిత్స పొందుతూ తెల్లవారుజామున మృతి చెందినట్లు వైద్యులు తెలిపారు. ఈ సందర్భంగా భూపాలపల్లి సీఐ మాట్లాడుతూ ఇటువంటి రోడ్డు ప్రమాదాలు జరగకుండా ప్రజలు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలన్నారు. అధిక వేగం, నిర్లక్ష్య డ్రైవింగ్ చేయకూడదని,ట్రాఫిక్ నిబంధనలు తప్పనిసరిగా పాటించాలని సూచించారు. యువత ముఖ్యంగా స్టంట్స్, రేసింగ్ వంటి ప్రమాదకర చర్యలకు దూరంగా ఉండాలని, ప్రజల ప్రాణ భద్రతే ముఖ్యమని, ప్రతి ఒక్కరూ బాధ్యతగా వాహనాలు నడపాలని డి. నరేష్ కుమార్ కోరారు.

## ఉపాధి హామీ పనులను ప్రారంభించిన సర్పంచ్

**ప్రజాపక్షం/మరిపెడ :** మహబుబాద్ జిల్లా మరిపెడ మండలం నిలీకుర్తి గ్రామంలో ఉపాధి హామి పనులను ఆ గ్రామ సర్పంచ్ ఎన్నికైన తరువాత తోలిసారిగా గురువారం ప్రారంబిచారు. ఈ సందర్భంగా ఆయన మాట్లడుతూ పని ప్రదేశంలో కూలీలకు అన్ని సౌకర్యలు కల్పించాలనీ అన్నారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ వినోద్, శరత్, బిక్షం, తండవెంకన్న, రసాల కోమురయ్య, లక్ష్మది, ఆకుల వెంకన్న, అనపార్తి మదు, భరత్, ఫీల్డ్ అసిస్టెంట్ గంధసీరి వెంకన్న, కులీలు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## డిఇఒకి రాఘవపట్నం సర్పంచ్ వినతి

**ప్రజాపక్షం/గోవిందరావుపేట:** పాఠశాలకి క్రమం తప్పకుండా విధులు నిర్వహించే ఉపాధ్యాయులను ఏర్పాటు చేయాలని ములుగు జిల్లా డిఇఒకి రాఘవపట్నం సర్పంచ్ పత్రికా ముఖంగా విన్నపం తెలియజేశారు. డిప్యూటేషన్లు మీద ఉన్న ఉపాధ్యాయులు వద్దని, ఉపాధ్యాయ వృత్తిని, విద్యార్థులను ప్రేమగా ప్రేమించి పని చేసే ఉపాధ్యాయులను మాత్రం పంపించాల్సిందిగా కోరారు. రాఘవపట్నం గ్రామంలో ఉన్న ప్రభుత్వ పాఠశాలలో చదువుకునే విద్యార్థులు పేదవారని, వారి తల్లిదండ్రులు నిరక్షరాశులు కావునా, గ్రామంలోని పిల్లల చదువు వారి అభివృద్ధి దిశగా వెళ్లాలంటే ఆ పిల్లలను సక్రమంగా తీర్చిదిద్దే ఉపాధ్యాయులదే ముఖ్యపాత్ర అని అన్నారు. కావునా, డిఇఓ ఒకసారి పాఠశాలకు విచ్చేసి పరిశీలించాల్సిందిగా కోరారు.

## చిన్నారులకు టీషర్టుల బహుకరణ

**ప్రజాపక్షం/గోవిందరావుపేట:** మండలంలో రాఘవపట్నం గ్రామంలో ఈ నెల 25 నుండి 27 వరకు జరిగే సమ్మక్క జాతర వాలంటీర్లకు సర్పంచ్ కోరం రామ్మోహన్ పిల్లల కోరం శాన్విక కోరం జోష్నికలు గురువారం 50టీషర్టులను బహూకరించారు. ఈ సందర్భంగా రామ్మోహన్ మాట్లాడుతూ జాతర సందర్భంగా భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని అమ్మవారి అనుగ్రహం పొందాలని కోరారు.

## మాంటిస్సోరి పాఠశాలలో 'అలీవ్ అలీవ్'

**ప్రజాపక్షం/కాటారం :** మండలకేంద్రంలోని మాంటిస్సోరి పాఠశాలలో పోలీసుల ఆధ్వర్యంలో గురువారం అరీవ్ అలీవ్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల విద్యార్థులకు రోడ్డు భద్రతా నియమాలను పై ఎస్సై ఆకుల శ్రీనివాస్ ఆధ్వర్యంలో అవగాహన కల్పించారు. రోడ్డు భద్రతా నియమాలు పాటిస్తూ నిబంధనలకు అనుగుణంగా హెల్మెట్ ధరించడం,వేగ నియంత్రణ,వంటి అంశాలలో అవగామన ఉండాలని అన్నారు. అలాగే ప్రస్తుత పరిస్థితుల్లో సైబర్ మోసాలు సర్వసాధారణమయ్యాయని దానిపై ఎప్పటికప్పుడు అప్రమత్తంగా ఉండాలని సూచించారు.అనుమానాస్పద లింకులు,ఫోన్ కాల్స్, ఓటిపి షేరింగ్ వంటి వాటిని నివారించాలని సూచించారు.పాఠశాల,గ్రామాల్లో, వివిధ కూడళ్లలో సీసీ కెమెరాలు ఏర్పాటు వల్ల నేరాలను నిఅరించవచ్చని అన్నారు.ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థినీ విద్యార్థులు, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

# పసిబిడ్డ మృతికి కారకులను అరెస్టు చేయాలి




**ప్రజాపక్షం/తొర్రూరు :** నాగర్ కర్నూల్ జిల్లా కుమ్మెర గ్రామంలో మల్లన్న జాతరలో పసిబిడ్డ మృతికి కారణమైన నిందితులను వెంటనే అరెస్టు చేయాలని తెలంగాణ రజక వృత్తిదారుల సంఘం, చేతి వృత్తిదారుల సంఘాల నాయకులు డిమాండ్ చేశారు. కుల వివక్షతో రెచ్చిపోయిన పెత్తందారుల దాడిలో రెండు నెలల పసిపాప ప్రాణాలు కోల్పోవడం తీవ్ర ఆగ్రహానికి దారితీసింది. ఈ ఘటనపై ఖండిస్తూ తొర్రూరులో విశ్రాంతి భవనం నుంచి బస్టాండ్ సమీపం నుంచి హరిపిరాల వెళ్లే దారి వరకు భారీ ర్యాలీ నిర్వహించి నిరసన తెలిపారు. బాధిత కుటుంబానికి న్యాయం చేయాలంటూ తెలంగాణ రజక వృత్తిదారుల సంఘం పట్టణ అధ్యక్షుడు చింతల రాజు ఆధ్వర్యంలో ధర్నా చేపట్టారు. ఈ సందర్భంగా చేతి వృత్తిదారుల సమన్వయ కమిటీ మహబూబాబాద్ జిల్లా కన్వీనర్ బొల్లం అశోక్, రజక వృత్తిదారుల సంఘం కార్యదర్శి సారయ్య, ఎమ్మార్పీఎస్ మహబూబాబాద్ జ ఇల్లా నాయకులు మంద యాకమల్లు మాదిగలు మాట్లాడుతూ ఈ నెల 18న మల్లన్న స్వామి జాతరకు వెళ్లిన కీర్తి కుటుంబంపై అదే గ్రామానికి చెందిన కొందరు పెత్తందారులు విచక్షణారహితంగా దాడి చేశారని ఆరోపించారు. ఈ దాడిలో రెండు నెలల పసిపాప మృతి చెందగా గణేశ్ తీవ్రంగా గాయపడ్డారని, మహిళపై అసభ్య పదజాలంతో దూషిస్తూ దాడికి పాల్పడ్డారని పేర్కొన్నారు. ఈ ఘటనకు బాధ్యులైన వారిని వెంటనే అరెస్టు చేసి కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఇప్పటికైనా సీఎం రేవంత్‌రెడ్డి వెంటనే నిందితులపై ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ చట్టం కింద కేసు నమోదు చేయాలని, ఫాస్ట్ ట్రాక్ కోర్టు ఏర్పాటు చేసి త్వరితగతిన విచారణ పూర్తి చేసి కఠిన శిక్ష విధించాలని ప్రభుత్వాన్ని కోరారు. బాధిత కుటుంబానికి పోలీసు రక్షణ కల్పించాలన్నారు. ఈ కార్యక్రమంలో సంఘాల నాయకులు శేఖర్, అశోక్, సమ్మక్క, రామక్క, ఉమ, రేణుక, మల్లేశ్, రాజేశ్, మల్లేశ్, వెంకటేశ్, ఉపేందర్, సురేశ్, మధు, సోమన్న, సంపత్, కార్తీక్, వినయ్, ప్రవీణ్, రాజ్‌కుమార్, సుధాకర్, నాగన్న, శ్రావణ్, చంటి, సోమన్న, వెంకటయ్య, రాజేశ్, సందీప్, విజయ్, బిక్షపతి, రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# మూడు గ్రామాల చెరువులకు అందని సాగునీరు



**ప్రజాపక్షం/మరిపెడ :** మహబూబాబాద్ జిల్లా మరిపెడ మండలం తాళ్ల ఊకల్ తానంచర్ల, వెంకంపాడు మూడు గ్రామాల పరిధిలోని మైసమ్మకుంట, మంచిళ్ల కుంట, మామిళ్ల కుంట చెరువులు అడుగంటడంతో వేసవి వ్యవసాయం ఎలా సాగుచేయాలని రైతులు ఆందోళన చెందుతున్నారు. ఆనెపురం నుంచి తాళ్ల ఊకల్ వైపు వచ్చే 26ఆర్ ఎస్ ఆర్ ఎస్పీ కాలువకు గండి పడటంతో ఆయా చెరువులకు నీరు వెల్లక అడుగంటి పోతున్నాయి. ఇప్పటికే రెండు మూడు దఫాలుగా నీరు వదిలిన అధికారులు ఈ చెరువులను పట్టించుకోవటం లేదని, ఎస్ ఆర్ ఎస్పీ కాలువకు పడిన గండి పూడ్చితే ఈ చెరువులు నిండే అవకాశం ఉందని రైతులు తెలుపుతున్నారు. గత రెండు నెలలుగా ఎస్ ఆర్ ఎస్పీ అధికారులకు విషయం మొర పెట్టుకున్నా రేపు మాపు అంటూ దాట వేస్తున్నారని రైతులు ఆరోపిస్తున్నారు. తీరా సీజన్ పూర్తి అయ్యే సరికి సాగు నీరు అందక పోతే మా పరిస్థితి ఏమిటని రైతుల ఆందోళన చెందుతున్నారు. తాళ్ల ఊకల్ గ్రామ సర్పంచ తప్పెట్ల శ్రీను విలేకరులతో మాట్లాడుతూ చెరువులు అడుగంటి పోతున్న పరిస్తితిని అధికారులకు ఎన్ని మార్లు కాల్ చేసి చెప్పినా పట్టించుకోవటం లేదని రైతుల పరిస్తితి ఏమవుతుందని ఆందోళన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా అధికారులు తక్షణమే స్పందించి గండి పూడ్చి సాగు నీటిని ఆయా చెరువులకు అందించి రైతులను ఆదుకోవాలని సర్పంచ్ కోరారు.

# షెడ్యూల్ ఏరియాలో దోపిడీకి గురవుతున్న ఏజెన్సీ సంపద



మన్యసీమ పరిరక్షణ సమితి డోలు దెబ్బ రాష్ట్ర ఉపాధ్యక్షులు ఈసం యాదయ్య

**ప్రజాపక్షం/మంగపేట :** ములుగు జిల్లా ఏజెన్సీ ప్రాంతాల్లో ఉన్న భూమి నీరు అడవి అందులోని ఖనిజ సంపద దోపిడికి గురైతుందని మన్యసీమ పరిరక్షణ సమితి డోలు దెబ్బ రాష్ట్ర ఉపాధ్యక్షులు ఈసం యాదయ్య మాట్లాడుతూ ఆవేదన వ్యక్తం చేశారు. గురువారం మంగపేట మండలంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ, ఏజెన్సీ ప్రాంతంలో ఆదివాసి చట్టాలు అమలుకు నోచుకోక హక్కులు దక్కటంలేదని ఆయన ఆవేదన వ్యక్తపరిచారు ఏటూరు నాగారం డివిజన్ పరిధిలో తాడ్వాయి మంగపేట కన్నాయిగూడెం మండలాలలో అమాయక ఆదివాసులను మభ్యపెట్టి తక్కువ రేట్లకే నాన్ ట్రైబల్స్ భూములు కౌలు తీసుకొని జామయిల్ పామాయిల్ సాగు చేస్తున్నారని అన్నారు ఆదివాసీలు భూములని నాన్ ట్రైబల్స్ కి కౌలు ఇవ్వదని ఆయన కోరారు ములుగు నియోజకవర్గంలో గిరిజన సొసైటీలకు డీఎల్సీలు ఇవ్వకుండా గిరిజనేతరుల అక్రమ పట్టా ఇసుక క్వారీలకు పర్మిషన్ లు ఇస్తూ గ్రావెల్ మట్టి ఇసుక మైనింగ్ లు ఏజెన్సీ చట్టాలకు విరుద్ధంగా నడుస్తున్నాయి. వీటిపై సంబంధిత అధికారులు చర్యలు తీసుకోకుండా ముడుపులుకు అలవాటు పడి ఏజెన్సీ ఖనిజ సంపదను మైనింగ్ మాఫియాకు దోచి పెడుతున్నారు అని ఆయన మండిపడ్డారు. ఇసుక క్వారీలో జరుగుతున్న అక్రమాలపై ప్రతి రోజు కథనాలు వెలవబడుతున్న అధికారులు నిర్ణయం నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరించడం సబబు కాదని ఆయన అన్నారు ఏజెన్సీలో ప్రజలు మేల్కొని చట్టాలు అమలు కోసం ఉద్యమాలు చేయకపోతే హక్కులు దక్కవని ఏజెన్సీ సంపద దోపిడీకి గురవుతుందని ఆయన తెలియజేశారు. షెడ్యూల్ ప్రాంతంలో ఈ ప్రభుత్వం ప్రభుత్వ అధికారులు ఇదే ధోరణిలో వెళ్తే ఐటీడీఏ కలెక్టరేట్ ముట్టడి చేస్తామని తెలుపుతున్నాము. ఈ కార్యక్రమంలో మన్యసీమ పరిరక్షణ సమితి డోలు దెబ్బ జిల్లా నాయకులు తోలేం నరసింహారావు, గొప్ప చంద్రకాంత్, అన్నెబోయిన సమ్మయ్య, తోలేం సుధాకర్, మన్య సీమ మహిళ జిల్లా నాయకులు ఇరుప అరుణ, తోలేం సౌమ్య, మన్యసీమ పరిరక్షణ సమితి డోలు దెబ్బ మంగపేట మండలం అధ్యక్షుడు తాటి నాగరాజు, జబ్బ నరేష్, జోగ బాబు, ముక్తి రవి పాల్గొన్నారు.

## కొలువుతీరిన మున్సిపల్ కార్యవర్గం



**ప్రజాపక్షం/కేసముద్రం :** కేసముద్రం నూతన మున్సిపాలిటీ పాలకవర్గం గురువారం ఉదయం మహబూబాబాద్ శాసనసభ్యులు డాక్టర్ భూక్య మురళి నాయక్, కమిషనర్ శ్రీనివాసరావు ఆధ్వర్యంలో కొలువుదీరారు. మున్సిపల్ నూతన చైర్‌పర్సన్‌గా బానోత్ సునీత వెంకన్న, వైస్ చైర్‌పర్సన్‌గా అల్లం రమానాగేశ్వర్ రావు లు బాధ్యతలు స్వీకరించారు. వీరితో పాటు నూతన కౌన్సిలర్‌లు కూడా వారి బాధ్యతలను స్వీకరించారు. అనంతరం నిర్వహించిన సభలో వారిని శాలువా, గజమాలతో సత్కరించారు. బేదాభిప్రాయాలు లేకుండా కౌన్సిలర్‌లు, నాయకులు, సిబ్బంది పాల్గొన్నారు.

## సిఎం సహాయనిధి చెక్కులు పంపిణీ

**ప్రజాపక్షం/గూడూరు :** మహబూబాబాద్ పార్లమెంట్ సభ్యులు పోరిక బలరాం నాయక్ సహకారంతో గూడూరు మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన క్షతగాత్రులకు ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా మొత్తం రూ 6 లక్షల ఆర్థిక సహాయం మంజూరైంది ఈక్రమంలో శుక్రవారం గూడూరు మండల పరిధిలో ని పాటిమీద గుంపు మచ్చర్ల గ్రామానికి చెందిన మళ్లాల గణేష్‌కు రూ 60 వేల విలువైన చెక్కును అందజేశారు. అలాగే చిర్రకుంట తండాకు చెందిన నూనవత్ కమ్లీ కు కూడా రూ60 వేల సహాయ చెక్కును అందజేయడం జరిగింది. ఈకార్యక్రమంలో నాయకలు పాల్గోన్నారు.

## కోటి మంది మహిళలను కోటీశ్వరులను చేయడమే ప్రభుత్వ లక్ష్యం

**ప్రజాపక్షం/గోవిందరావుపేట :** మండల కేంద్రంలోని పస్రా గ్రామంలోని మహిళా సంఘాల వారికి సమావేశ భవనం పంచాయతీ రాజ్ శాఖ ద్వారా 10 లక్షల రూపాయలతో నూతన భవన నిర్మాణం కోసం రాష్ట్ర పంచాయతీరాజ్ గ్రామీణాభివృద్ధి మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి వర్యులు దనసరి అనసూయ సీతక్క పాల్గొని శంకుస్థాపన కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం మహిళల అభివృద్ధి కోసం ప్రత్యేక దృష్టి పెట్టిందని మహిళా సంఘాల వారికి వడ్డీలేని రుణాలు ఇస్తుందని మహిళా సంఘాల ద్వారా ఉత్పత్తి వ్యాపారాలు చేసుకునే విధంగా ప్రజా ప్రభుత్వం సహకరిస్తుందని మహిళా సంఘాల్లో ఉన్నవారు ప్రమాదవశాత్తు మరణిస్తే పది లక్షల రూపాయలు అర్థిక సాయం చేస్తుందని మహిళలు తమ సొంతంగా ఎదగాడానికి వారికి రుణాలు మంజూరు చేసి మహిళా శక్తి పథకం ద్వారా క్యాంటీన్లను ఏర్పాటు చేసి అభివృద్ధి చేందే విధంగా ఉపయోగపడుతున్నాయి. ప్రతి ఒక్క మహిళ సంఘాల్లో చేరాలని 60 సంవత్సరాలు దాటిన వారు కూడా మహిళా సంఘంలో చేరవచ్చని మంత్రి సీతక్క సూచించారు. ఈ కార్యక్రమంలో ఆడిషనల్ కలెక్టర్ లోకల్ బాడీ సంపత్ రావు జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ భానోత్ రవిచందర్ పస్రా సర్పంచ్ సుమలత అధికారులు నాయకులు పాల్గొన్నారు.

## మృతుని కుటుంబానికి ఆర్థిక సహాయం



**ప్రజాపక్షం/మంగపేట :** మండలంలో వాగొడ్డు గూడెం గ్రామపంచాయతీ లోని పాత చీపురు దుబ్బ గ్రామంలో ఇటీవల మరణించిన పూణెం ప్రదీప్ కుటుంబానికి ములుగు జిల్లా బిఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు కాకులమర్రి లక్ష్మణ్ బాబు ఆదేశాల మేరకు ములుగు జిల్లా బిఆర్ఎస్ పార్టీ యూత్ ప్రధాన కార్యదర్శి బాడిషా నాగ రమేష్, జిల్లా మహిళా నాయకురాలు కొమరం ధనలక్ష్మి మృతుని కుటుంబానికి ఆర్థిక సహాయం 5000 రూపాయలు అందజేశారు. బిఆర్ఎస్ పార్టీ కార్యకర్తలను కంటికి రెప్పలా కాపాడుకుంటుందని వారు అన్నారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ మహిళా నాయకురాలు నాయకులు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## ఆర్టీసీ బస్సు ప్రారంభంతో పొదలు తొలగింపు



ప్రజాపక్షం/నిజాంపేట్ : ఎట్టకేలకు ఆర్టీసి బస్సులను పల్లెలకు ప్రారంభిస్తున్న ప్రభుత్వం. రాయిలాపూర్ బచ్చురాజుపల్లి, తిప్పనగుల్ల, కల్వకుంట, నార్లాపూర్, గ్రామాలకు ఆర్టీసి బస్సులను శుక్రవారం నుండి ప్రారంభమవుతున్నాయని గ్రామ సర్పంచులు, షౌకత్ పల్లి సునీత బాబు, స్వప్న, మంజుల రమేష్‌లు తెలిపారు. బస్సులు వస్తున్న ఆనందంలో రోడ్డుకు ఇరువైపులా ఉన్న చెట్లను తొలగిస్తున్నారు. బస్సులను వేయిస్తున్న మెదక్ ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్ రావుకు నూతనంగా ఎన్నికైన సర్పంచులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్‌ల ఫోరం మండల అధ్యక్షుడు సూర రాములు, రెడ్డి శెట్టి రవీందర్, మడావత్ రాజు, తిప్పనగుల్ల మాజీ సర్పంచ్ నాయిని యాదగిరి ,గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## మెనూ ప్రకారం భోజనం అందించాలి

కలెక్టర్ కె.హైమావతి



ప్రజాపక్షం/సిద్దిపేట : విద్యార్థులకు మెను ప్రకారం భోజనాన్ని అందించాలని సిద్దిపేట జిల్లా కలెక్టర్ కె.హైమావతి అన్నారు. గురువారం పట్టణంలోని ప్రభుత్వ బాలికల ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు అందిస్తున్న మధ్యాహ్న భోజన ప్రక్రియను కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా విద్యార్థుల హాజరు ప్రకారం భోజనం సరిపోయేలా చూసుకోవాలని ప్రిన్సిపల్‌ను ఆదేశించారు. స్టోర్ రూమ్ సరుకులను తనిఖీ చేసి భద్రంగా స్టోర్ చేయాలని సిబ్బందికి సూచించారు. డైనింగ్ హాల్, వంటగది పరిసరాలు అపరిశుభ్రంగా ఉన్నాయని, పరిశుభ్రంగా ఉండాలని ఆదేశించారు.

## తాగునీటి ఇబ్బందులు లేకుండా చర్యలుః సర్పంచ్

ప్రజాపక్షం/రామాయంపేట : వేసవిలో తాగునీటి ఇబ్బందులు లేకుండా చర్యలు తీసుకుంటున్నట్లు పర్వతాపూర్ సర్పంచ్ తార్యానాయక్ తెలిపారు. గురువారం గ్రామంలో గ్రామసభ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి పంచాయతి కార్యదర్శి, ఆశా వర్కర్లు, ప్రభుత్వ పాఠశాల ఉపాధ్యాయులు గ్రామస్తులు హాజరయ్యారు. గ్రామంలో నెలకొన్న సమస్యలపై సమగ్రంగా చర్చించారు. విద్యుత్, డ్రైనేజి సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని తీర్మానించారు. ఈసందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ తనపై నమ్మకంతో గెలిపించిన ప్రజలకు ఎల్లవేళలా అందుబాటులో ఉండి సేవలు అందిస్తానన్నారు. ఎమ్మెల్యే రోహిత్ రావు సహకారంతో గ్రామాన్ని అన్ని రంగాల్లో అభివృద్ది చేస్తానని తెలిపారు.

## రామాయంపేట ఆసుపత్రిలో అర్ధరాత్రి కలెక్టర్ తనిఖీలు



ప్రజాపక్షం/రామాయంపేట : మెదక్ జిల్లా రామాయంపేట ప్రభుత్వ ఆసుపత్రి (కమ్యూనిటి హెల్త్ సెంటర్)ను జిల్లా కలెక్టర్ రాహుల్‌రాజు బుధవారం అర్ధరాత్రి 12 గంటలకు ఆకస్మిక తనిఖీ చేశారు. దీంతో ఆసుపత్రి సిబ్బంది ఖంగుతిన్నారు. ప్రభుత్వ సేవలు ప్రజలకు సమయానికి అందుతున్నాయా..అనే ఉద్దేశ్యంతో కలెక్టర్ స్వయంగా అర్ధ రాత్రి రంగంలోకి దిగారు. స్థానిక పోలీస్‌స్టేషన్ వద్ద వాహనం నిలిపి కాలినడకన ఆసుపత్రికి చేరుకున్నారు. ఎలాంటి ముందస్తు సమాచారం లేకుండా కలెక్టర్ రావడంతో సిబ్బంది ఒక్కసారిగా ఆశ్చర్యానికి గురయ్యారు. ఆసుపత్రిలో అందుతున్న వైద్య సేవలను కలెక్టర్ రాహుల్ రాజ్ సమగ్రంగా పరిశీలించారు. నైట్ డ్యూటీలో ఉన్న వైద్యులు, నర్సులు, పారామెడికల్ సిబ్బంది అందుబాటులో ఉన్నారా లేదా అని పరిశీలించారు. అత్యవసర విభాగం పనితీరు రోగుల హాజరు వివరాలు, సిబ్బంది హాజరు పట్టిక అందుబాటులో ఉన్న మందుల నిల్వలను పరిశీలించారు. ప్రభుత్వ ఆసుపత్రులు పేదలకు ప్రదాన ఆశ్రయమని పేర్కొన్న కలెక్టర్ విధుల్లో నిర్లక్ష్యం వహిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఆసుపత్రి పనితీరు మెరుగ్గా ఉందని కలెక్టర్ హర్షం వ్యక్తం చేశారు. అర్ధరాత్రి కలెక్టర్ పర్యటన రామాయంపేట పట్టణంలో చర్చనీయాంశంగా మారింది.

## మిట్టపల్లి గ్రామాభివృద్ధికి సహకారం అందిస్తా

సినీ నిర్మాత, టిఎఫ్‌సిసి చైర్మన్ ప్రతాని రామకృష్ణాగౌడ్



ప్రజాపక్షం/సిద్దిపేట అర్బన్ : మిట్టపల్లి గ్రామాన్ని అన్ని రంగాలలో అభివృద్ది చేసేందుకు తన వంతు సహాయ సహకారాలు అందిస్తానని సినీ నిర్మాత, టిఎఫ్‌సిసి చైర్మన్ ప్రతాని రామకృష్ణాగౌడ్ అన్నారు. సిద్దిపేట అర్బన్ మండలం మిట్టపల్లి గ్రామ నూతన సర్పంచ్ శ్రీనివాస్ యాదవ్,వార్డు మెంబర్లను టిఎఫ్‌సిసి చైర్మన్ ప్రతాని రామకృష్ణాగౌడ్ గురువారం గ్రామ పంచాయతీ కార్యాలయంలో ఘనంగా సన్మానించారు. ఈ సందర్బంగా సర్పంచ్ శ్రీనివాస్ యాదవ్‌తో కలిసి ఆయన మాట్లాడుతూ ఈ ఎన్నికల్లో గెలుపొందిన పాలకవర్గమంతా యువతరమని, మీకు మంచి భవిష్యత్తు ఉందని, గ్రామాన్ని అన్ని రంగాలలో అభివృద్ది చేసేందుకు సమిష్టిగా కృషి చేయాలని సూచించారు. గతంలో నేను మిట్టపల్లి పిఎసిఎస్ చైర్మన్, సర్పంచ్‌గా పని చేశానని గుర్తు చేశారు. అప్పుడు గ్రామాభివృద్ధికే కృషి చేశానని,స్వగ్రామాభివృద్ధికి సహాయ సహకారాలు ఎల్లప్పుడూ ఉంటాయని, తన కుమారుడు డాక్టర్ రాకేష్ సేవలు కూడా గ్రామానికి అందుతాయన్నారు. అనంతరం గ్రామ పంచాయతీ కార్యదర్శి విజయ్,గ్రామ పారిశుద్ధ్య కార్మికులను సన్మానించారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ పయ్యావుల రాములు, జెపి యాదవ్, కిషన్, మధు తదితరులు పాల్గొన్నారు.

## ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో సమలీకృత సమావేశం



ప్రజాపక్షం/అల్లాదుర్గం : మండల ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో గురువారం మండల్ లెవెల్ కన్వర్జెన్సీ కోఆర్డినేషన్ కమిటీ వైద్యాధికారి డాక్టర్ సారిక అధ్యక్షతన వివిధ శాఖల అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ సారిక మాట్లాడుతూ.. అంతర్ శాఖల సమన్వయం యొక్క ఆవశ్యకత ఆరోగ్య సమస్యలు తలెత్తకుండా తీసుకోవలసిన జాగ్రత్తలపై లోతుగా వివరించారు. అందులో భాగంగా క్రమంతప్పకుండా విద్యార్థులకు ఆరోగ్య పరీక్షలు, వ్యక్తిగత పరిశుభ్రత, పరిసరాల పరిశుభ్రత, పోషకాహారం యొక్క ఆవశ్యకత, రక్తహీనత లాంటి వ్యాధులను అధిగమించుట తదితర వాటిపై పలు సూచనలు చేశారు. స్వచ్ఛమైన తాగునీరు ఆడపిల్లల వ్యక్తిగత పరిశుభ్రత (నెలసరి బహిష్టు) పై సంవత్సరానికి రెండు పర్యాయాలు ఆల్బెండజోల్ మాత్రలు, అనిమియ వ్యాధిని అధిగమించుటకు, విద్యార్థుల సమగ్ర అభివృద్ధికి ఆల్బెండజోల్ మాత్ర ఎంతో ఆవశ్యకతమైనదని తెలిపారు. కాలానుగుణంగా వచ్చే వ్యాధులపై అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎంఇఒ లక్ష్మణ్, కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్, ఆరోగ్య బోధకులు, హాస్టల్ వార్డెన్లు ఆయా ప్రధానోపాధ్యాయులు, వైద్య ఆరోగ్యశాఖ సిబ్బంది, సూపర్వైజర్లు తదితరులు పాల్గొన్నారు.

## గంజాయి, మత్తు పదార్థాలు విక్రయిస్తే కఠిన చర్యలు

త్రీటౌన్ సిఐ లక్ష్మి బాబు




ప్రజాపక్షం/సిద్దిపేట అర్బన్ : గంజాయి, ఇతర మత్తు పదార్థాలు కలిగి ఉన్నా, విక్రయించినా, రవాణా చేసిన కఠిన చర్యలుంటాయని సిద్దిపేట త్రీటౌన్ సిఐ లక్ష్మి బాబు అన్నారు. సిద్దిపేట పోలీస్ కమిషనర్ ఆదేశానుసారం నార్కోటిక్స్ డాగ్స్‌తో గంజాయి ఇతర మత్తు పదార్థాల నివారణ గురించి గురువారం సిద్దిపేట పట్టణంలోని ప్రభుత్వ మెడికల్ కళాశాల సమీపంలోని కిరాణా షాపులు,టీ కొట్టులు, అనుమానాస్పద ప్రాంతాలలో తనిఖీలు నిర్వహించారు. ఈ సందర్భంగా త్రీటౌన్ సిఐ లక్ష్మి బాబు మాట్లాడుతూ గంజాయి, ఇతర మత్తు పదార్థాలు, మత్తు పదార్థాలు కలిపిన చాక్లెట్స్ ఎవరైనా కలిగి ఉన్నా లేక అక్రమంగా రవాణా చేసినా, పాన్ షాపులలో అమ్మినా చట్ట ప్రకారం కేసులు నమోదు చేస్తామని హెచ్చరించారు.

## అంగన్వాడీ పాఠశాలలో బేటీ జన్మదినోత్సవ వేడుకలు

ప్రజాపక్షం/రామాయంపేట : అంగన్వాడీ పాఠశాలలో గురువారం బేటీ జన్మదినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. రామాయంపేట సెక్టార్ సూపర్‌వైజర్ సృజన ఆధ్వర్యంలో కార్యక్రమం కొనసాగగా సెక్టార్ పరిధిలోని అంగన్వాడీ టీచర్లు పాల్గొన్నారు. ఈసందర్బంగా సృజన మాట్లాడుతూ ప్రభుత్వం అంగన్వాడీ కేంద్రాల ద్వారా చిన్నారులకు, గర్భిణీ స్త్రీలు, బాలింతలకు సైతం పోషకాహారం అందిస్తుందన్నారు. ఈకార్యక్రమంలో అంగన్వాడీ టీచర్లు పల్లె దేవలక్ష్మీ, రేణుక, ఎస్.పద్మ, ఎం.పద్మ, శోభారాణి, ఓ.పద్మ, గంగాజమునతో పాటు తదితరులు పాల్గొన్నారు.

## మహిళా సంఘాల అభివృద్ధికి ప్రభుత్వం కృషి



ప్రజాపక్షం/అల్లాదుర్గం : అల్లాదుర్గం మండలం కాయిదంపల్లి గ్రామంలో గురువారం వట్పల్లి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ శ్రీమతి కొప్పుల లక్ష్మి శేషారెడ్డి గ్రామ సర్పంచ్ రేణుక సిద్దు కలిసి మహిళ సమైక్య భవనానికి శంకుస్థాపన చేశారు. వారు మాట్లాడుతూ, ప్రభుత్వం మహిళా సంఘాల అభివృద్ధికి గ్రామంలో శాశ్వత మహిళా సమైక్య భవన నిర్మాణం కోసం ప్రభుత్వం నిధులు మంజూరు చేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో సీనియర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు సుభాష్ రావు, ఎస్‌సి సెల్ జిల్లా ఉపాధ్యక్షుడు బలరాం, పంచాయతీరాజ్ ఎఇ రమేష్ పంచాయతీ కార్యదర్శి నవీన్, సీసీ ఇందిరా, సిఎ కవిత, గ్రామ పార్టీ అధ్యక్షుడు శ్రీను, నాయకులు శేఖర్ జైపాల్,బాలరాజ్, సంగమేష్, ఉప సర్పంచ్, శ్రీశైలం, కిషన్, నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## ప్రజాప్రతినిధులు, అధికారులు సమన్వయంతో పనిచేయాలి

కలెక్టర్ కె.హైమావతి



ప్రజాపక్షం/సిద్దిపేట : ప్రజాప్రతినిధులు, అధికారులు కలిసి సమన్వయంతో పని చేయాలని సిద్దిపేట జిల్లా కలెక్టర్ కె.హైమావతి అన్నారు.గురువారం సిద్దిపేట మున్సిపాలిటీ 2026–27 సంవత్సరానికి రూ.181.99 కోట్ల అంచనాల బడ్జెట్‌ను మున్సిపల్ చైర్పర్సన్ కడవెరుగు మంజుల ప్రవేశపెట్టగా పాలకవర్గ సభ్యులు ఆమోదాన్ని తెలిపారు.ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా కలెక్టర్ హాజరయ్యారు. బడ్జెట్ ఆర్థిక సంవత్సరానికి రూ.181 కోట్ల 99 లక్షల 50 వేలు కాగా మిగులు వ్యయం రూ.6.10 లక్షలు,సాధారణ ఆదాయం రూ.52.96 కోట్లు కేటాయించారు. వ్యయం రూ.52.93 కోట్లుగా కేటాయించారు. సాధారణ వ్యయంలో 1/3 వంతు వెనుకబడిన,మురికివాడల,విలీన గ్రామాలల్లో మౌలిక వసతుల అభివృద్ధికి రూ.2.73 కోట్లు కేటాయించారు.సాధారణ బడ్జెట్‌లో 10 శాతం హరిత బడ్జెట్‌కు రూ.5.29 కోట్లు కేటాయించారు. కలెక్టర్ మాట్లాడుతూ ప్రజాప్రతినిధులు అధికారులు, సమన్వయంతో పని చేయాలని మున్సిపాలిటీకి ఇంతమంచి వార్షిక బడ్జెట్‌ను ప్రవేశపెట్టిన మున్సిపల్ చైర్‌పర్సన్‌కు,పాలకవర్గ సభ్యులకు అధికారులకు అభినందనలు తెలిపారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ ఆశ్రిత్ కుమార్,వైస్ చైర్మన్ జంగిటి కనకరాజు, కౌన్సిలర్లు, కో ఆప్షన్ సభ్యులు, మున్సిపల్ డిఇ ప్రేరణ పాండా,ఎఇలు,మున్సిపల్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## నూతన వధూవరులను ఆశీర్వదించిన జిల్లా అధ్యక్షురాలు

ప్రజాపక్షం/పాపన్నపేట : మండల పరిధిలోని రామతీర్థం చెందిన బిఆర్ఎస్ సోషల్ మీడియా నాయకులు శ్రీశైలం, మమత ల వివాహానికి మాజీ డిప్యూటీ స్పీకర్ పద్మదేవేందర్ రెడ్డి, బిఆర్ఎస్ జిల్లా నాయకులు కంఠారెడ్డి.తిరుపతిరెడ్డి, మండల నాయకులతో కలిసి హాజరై గురువారం నూతన వధూవరులను ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం అదే గ్రామానికి చెందిన బిఆర్ఎస్ నాయకులు ఎరుకల, భూమయ్య కుమార్తె నిశ్చితార్థానికి హాజరై నూతన జంటను ఆశీర్వదించారు. అనంతరం నామాపూర్ లో విద్యుత్ షాక్ తో మరణించిన రైతు నర్సింహులు కుటుంబాన్ని పరామర్శించి రూ.5000 రూపాయల ఆర్థిక సహాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో ఏడుపాయల దేవస్థానం మాజీ చైర్మన్ బాలగౌడ్, పాపన్నపేట్ సర్పంచ్ ల ఫోరం మాజీ అధ్యక్షుడు జగన్, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ వెంకట్ రెడ్డి, మాజీ సర్పంచ్ గురుమూర్తి, నాయకులు సోములు, దుర్గయ్య, బాబా గౌడ్, అంటోని, మాణిక్య రెడ్డి, చంద్రశేఖర్, నర్సారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# అభివృద్ధిపై అవగాహన ఉంటే మాట్లాడాలి

## బిఆర్ఎస్ పార్టీ నేతల హెచ్చరిక

**ప్రజాపక్షం / హుస్నాబాద్ :** హుస్నాబాద్ నియోజకవర్గ మెంట ప్రాంత ప్రజల శ్రేయస్సు కోసం 1.4 టి ఎంసీలు ఉన్న గౌరవెల్లి ప్రాజెక్టు 8 టిఎంసిలు గా పెంచి కట్టిన ప్రాజెక్టు, రంగనాయక ప్రాజెక్టు 3 టిఎంసిల సామర్థ్యం గలది దీనికి దానికి తేడా ఎంతో తెలియని పిల్ల బచ్చా నాయకులు ప్రాజెక్టు ఎందుకు పూర్తి చేయలేదని మాట్లాడితే మీకు మాకు తేడా ఏమిటని ఆభివృద్ధిపై మీకు ఏమైనా అవగాహన ఉంటే మాట్లాడండి అనవసరంగా నోరు జారితే సహించేది లేదని బిఅర్ ఎస్ పార్టీ నాయకులు హెచ్చరించారు. గురువారం బి ఆర్ ఎస్ పార్టీ కార్యాలయంలో పట్టణ ఆధ్యక్షుడు ఆన్వర్, ఆధికార ప్రతినిధి ఐలేని మల్లికార్జున్‌రెడ్డితో కలిసి ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ గత పాలనలో మాజీ ఎమ్మెల్యేలు దేశిని చిన్న మల్లయ్య, బొమ్మవెంకన్న , చాడ వెంకటరెడ్డి, ప్రవీణ్ రెడ్డి ల పాలనలో చేయలేని పని గౌరవెల్లి ప్రాజెక్టును మాజీ ఎమ్మెల్యే ఓడితెల సతీష్‌బాబు 10 ఏళ్ల పాలనలో 90శాతం పూర్తి చేసి ట్రయల్ రన్ చేసి ప్రాజెక్టుల్లో నీళ్లు పోయించింది మీకు కనిపించలేదా. కాంగ్రెస్ నాయకుల ఆండతో రైతులతో కోర్టులో కేసులు వేయించి పనులకు ఆటంకం కల్పించింది మీ నాయకులు కాదాఅన్నారు. కాంగ్రెస్ నాయకులు అధికారం చేపట్టి 30 నెలలు కావస్తున్నా రూ.470 కోట్లు కేటాయించి మీరు పనులు ఎందుకు మొదలు పెట్టలేదని ఆన్నారు. అభివృద్ధి గూర్చి తెల్వని వారితో మాట్లాడటం మాకే సిగ్గుగా ఉందన్నారు. కేవలం పట్టణ ఆభివృద్ధి కోసం రూ.470 కోట్లతో ఐ వో సి భవనం, ఎసిపి భవనం, డిఇ కార్యాలయం, పాల్‌టెక్నిక్,డిగ్రీ కాలేజీతో పాటు అనేక ప్రభుత్వ భవనాలు వాడ వాడల సీసీ రోడ్లు, డ్రైనేజీలు కట్టించింది బిఅర్ఎస్ ప్రభుత్వమే అన్నారు. మా ప్రభుత్వంలో కట్టిన వాటికి మీరు ప్రారంబోత్సవాలు చేసుకుని మేము ఆభివృద్ధి చేశామంటే ప్రజలు నమ్మరని ఎద్దేవ చేశారు. 2023 నాటికి బిఆర్ ఎస్ ప్రభుత్వం వాడ వాడకు 50 లక్షల నిధులు కేటాయించిందని వాటినే కాంగ్రెస్ ప్రభుత్వం ప్రారంబోత్సం చేసుకుని నేటికి పనులు చేయలేదని ఆరోపించారు. కాంగ్రెస్ మంత్రి పట్టణంలోని జరుగు ప్రతి పని కి తన ఆనుంగులకు ఇచ్చి చేస్తున్నారని అరోపించారు. గత వారం రోజుల క్రితం జరిగిన మున్సిపల్ ఎన్నికల్లో ఆధికార దుర్వినియోగం చేసి ప్రతిపక్షం నేతలను పోలీసులతో బెదిరించి వారి ఇల్లముందు పోలీసుల ప్రహర పెట్టి కాంగ్రెస్ నాయకులకు డబ్బులు పంచి గెలువడం గెలుపు కాదని కరీంనగర్‌లోని రౌడీయిజం హుస్నాబాద్‌లో చూసిస్తున్నడని ప్రజలకు ఆర్థమైందని ఆరోపించారు. రెండు కోట్లతో మరమత్తు చేసిన బస్‌స్టాండ్ వర్షం వస్తే జలమయం అయినా నోరు ఎందుకు మెదపడం లేరని ఆరోపించారు. మీకు హుస్నాబాద్ ఆభివృద్ధిపై అవగాహన ఉంటే ఆధారాలతో అదే బస్‌స్టాండ్‌లో రండి చర్చకు సిద్ధమని అన్నారు. ఈ సమావేశంలో మున్సిపల్ మాజీ చైర్మన్ యస్. చంద్రయ్య, కౌన్సిలర్లు గాదెపాక రవీందర్, బొల్లి శ్రీనివాస్, గడిపె సతీష్‌తో పాటు రవీందర్, శ్రీనివాస్ , తదితరులు పాల్గొన్నారు.



# పరీక్షా కేంద్రాన్ని తనిఖీ చేసిన సిఐ

## పోలీస్ సిబ్బందికి పలు సూచనలు



**ప్రజాపక్షం/అల్లాదుర్గం:** ఇంటర్మీడియట్ వార్షిక పరీక్షలకు సంబంధించి ప్రభుత్వ జూనియర్ కళాశాల పరీక్షా కేంద్రాన్ని గురువారం సిఐ రేణుక రెడ్డి పరిశీలించారు. పరీక్ష కేంద్రాల వద్ద పోలీస్ బందోబస్తు ఏర్పాట్లు , విధులు నిర్వహిస్తున్న ఎగ్జామినేషన్ సిబ్బంది, పోలీస్ సిబ్బందికి పలు సూచనలు చేశారు. పరీక్షా కేంద్రాల వద్ద నిషేధిత ఆజ్ఞలు అమలు చేస్తున్నామని, పరీక్షా కేంద్రాల వద్ద లోడ్ స్పీకర్లు, మైకులు వాహన హారన్ లు ఉపయోగించరాదని, జిరాక్స్ సెంటర్స్, ఇంటర్నెట్ కేంద్రాలు మూసి ఉంచాలని సూచించారు. విద్యార్థులు ఒత్తిడికి గురికాకుండా ప్రశాంత వాతావరణంలో పరీక్షలు రాయాలని కోరారు.

# రూ. 2.5 లక్షల ఎల్‌ఒసి అందజేత

**ప్రజాపక్షం/సిద్దిపేట అర్బన్ :** సిద్దిపేట అర్బన్ మండలం వెల్కటూర్ గ్రామానికి చెందిన మక్కన లక్ష్మి (భర్త పగడయ్య) అనారోగ్యంతో బాధపడుతున్న విషయం తెలుసుకున్న సిద్దిపేట నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ పూజల హరికృష్ణ వెంటనే స్పందించి గురువారం సిద్దిపేట కాంగ్రెస్ పార్టీ క్యాంపు కార్యాలయంలో రూ.2.5 లక్షల ఎల్‌ఒసి అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం పేద ప్రజల సంక్షేమమే లక్ష్యంగా పని చేస్తుందని,కష్టాల్లో ఉన్న ప్రతి కుటుంబానికి కాంగ్రెస్ పార్టీ ఎల్లప్పుడూ అండగా ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో బొల్లు నరేష్,నాయిని నర్సింహారెడ్డి, మెరుగు రాజు, వెంకటేశం తదితరులు పాల్గొన్నారు.

# విద్యానైపుణ్యాలను పెంపొందించేందుకు కృషి చేయాలి

## కలెక్టర్ డాక్టర్ సత్య శారద



**ప్రజాపక్షం/ వరంగల్ :** విద్యార్థులలో విద్యానైపుణ్యాలను పెంపొందించేందుకు ఉపాధ్యాయులు కృషి చేయాలని వరంగల్ జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద అన్నారు. వరంగల్ జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద గురువారం గీసుగొండ మండలంలోని ఎంపిపిఎస్ ధర్మారం పాఠశాలను సందర్శించారు. ఫౌండేషనల్ లిటరసీ, న్యూమరసీ ( ఎఫ్ఎల్ఎన్) కార్యక్రమం అమలు విధానాన్ని ప్రత్యక్షంగా పరిశీలించారు. ఈ సందర్భంగా 2వ తరగతి విద్యార్థులకు నిర్వహిస్తున్న గణిత పరీక్షను పరిశీలించి, విద్యార్థుల అభ్యాస సామర్థ్యాలను అంచనా వేస్తున్న విధానంపై వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఫీల్డ్ ఇన్వెస్టిగేటర్ ద్వారా విద్యార్థుల సామర్థ్యాలను యాప్‌లో నమోదు చేస్తున్న విధానాన్ని పరిశీలించి తగు సూచనలు చేశారు. విద్యార్థులు ప్రతి సబ్జెక్టులో అవసరమైన మూలాధార నైపుణ్యాలను పూర్తిగా సాధించేలా ఉపాధ్యాయులు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని, నేర్చుకునే ప్రక్రియను ఆసక్తికరంగా, ఫలప్రదంగా నిర్వహించాలని సూచించారు. ప్రతి విద్యార్థి ప్రగతిని నిరంతరం ట్రాక్ చేస్తూ, అవసరమైన అకాడమిక్ సహాయాన్ని అందించాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖాధికారి బి. రంగయ్య నాయుడు, జిల్లా అకాడమిక్ మానిటరింగ్ ఆఫీసర్ సుజన్ తేజ, ఎంఈఓ రవీందర్ తదితరులు పాల్గొన్నారు.

# బివిఆర్‌ఐటిలో భాజాసే ఇండియా బగ్గిల పోటీలు




**ప్రజాపక్షం/నర్సాపూర్ :** భాజాసే ఇండియా బగ్గిల పోటీలు మెదక్ జిల్లా బివిఆర్‌ఐటిలో నిర్వహించడం ఎంతో అభినందనీయమని మెదక్ జిల్లా ఎస్‌పి శ్రీనివాసరావు అన్నారు. నర్సాపూర్ బివిఆర్‌ఐటిలో నిర్వహిస్తున్న భాజాసే ఇండియా బగ్గిల పోటీలను మెదక్ జిల్లా ఎస్‌పి శ్రీనివాసరావు, అదనపు ఎస్‌పి మహేందర్‌తో కలిసి జెండా ఊపి పోటీలను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎస్‌పి మాట్లాడుతూ విద్యార్థుల భవిష్యత్తుకు దిశా నిర్దేశం ఉద్యోగ కల్పన వంటి ఖర్చుతో కూడిన పోటీలు నిర్వహిస్తున్న బివిఆర్‌ఐటి కళాశాల యాజమాన్యాన్ని ఆయన అభినందించారు. అనంతరం భాజా సే ఇండియా ఆర్గనైజింగ్ కమిటీ వారితో వివరాలు, నిర్వహణ పద్ధతులను అడిగి తెలుసుకున్నారు అంతకుముందు నిర్వాకులు మెకానికల్ బాజా సే ఇండియా 2026 ఈవెంట్ లో బగ్గీల టెక్నికల్ విషయాలపై పరిశీలన చేశారు. ఈ సందర్భంగామెకానికల్ బాజా సే ఇండియా 2026 కన్వీనర్ శ్రీ అలీ సయ్యద్ మాట్లాడుతూ గురువారం బాజా సే ఇండియా కార్యక్రమంలో పలు ఈవెంట్లు నిర్వహించ మన్నారు. బగ్గిలకు టెక్నికల్ ఇన్‌స్పెక్షన్, బ్రేక్ టెస్ట్, స్టాటిక్ ఈవెంట్లు డిజైన్,సిఏఈ, ద్రోణాచార్య ఈవెంట్, వాలిడేషన్ ఈవెంట్, డైనమిక్ ఈవెంట్లు, యాక్సిలరేషన్ ఈవెంట్,స్లెడ్ పుల్ వంటి ఈవెంట్లు నిర్వహించామన్నారు. రేసింగ్ ద్వారావిద్యార్థుల్లో సృజనాత్మకత, సాంకేతిక నైపుణ్యాలను పెంపొందించే లక్ష్యంతో ఈ కార్యక్రమం సాగుతుందని అన్నారు. ఈ పోటీలకు దిశా నిర్దేశం చేస్తూ వర్క్‌షాప్‌లలో ఇది కేవలం ట్రాక్‌పై పోటీ కాదని భవిష్యత్తు ఇంజినీర్లను, బాధ్యతాయుత నాయకులను తయారు చేసే వేదిక గా బివి ఆర్ ఐటి చిరస్మరణీయంగా నిలుస్తుందనితెలిపారు. ఈ కార్యక్రమంలో శ్రీబాల్ రాజ్ సుబ్రమణ్యం, బాజా సే ఇండియా ఆర్గనైజింగ్ కమిటీ చైర్మన్, డాక్టర్ కె.సి ఓరా, అడ్వైసర్, బాజా సే ఇండియా, శ్రీ లలితా పాత్ర, ప్రణవ్, జోయెల్ థామస్, ఇంజనీరింగ్ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ సంజయ్ దుబే, కళాశాల డైరెక్టర్ డాక్టర్ లక్ష్మి ప్రసాద్, ఏజీఎం కాంతారావు, మేనేజర్ బాపిరాజు, ఏవో సురేష్, బాజా స్టీరింగ్ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

# కాళేశ్వరం నీళ్లతో రెండు పంటలు

**ప్రజాపక్షం/సిద్దిపేట :** కాలంతో సంబంధం లేకుండా కాళేశ్వరం నీళ్లతో రెండు పంటలు పండుతునున్నాయని మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే హరీష్‌రావు అన్నారు. సిద్దిపేట అర్బన్ మండలం ఎన్సాన్‌పల్లి గ్రామంలో శ్రీ ముత్యాల పోచమ్మ దేవాలయ పునర్నిర్మాణం, విగ్రహ ప్రతిష్ట మహోత్సవ కార్యక్రమానికి హాజరై ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. సబ్ జైల్ వంటి ముఖ్య సంస్థలు ఇక్కడే ఉన్నాయని పేర్కొన్నారు. సిద్దిపేట నుండి ఎన్సాన్‌పల్లి వరకు ఫోర్ లైన్ రోడ్డు విధీ దీపాలతో అద్భుతంగా అభివృద్ధి చేశామని పేర్కొన్నారు.

# జాతీయ స్థాయి చిత్రలేఖన పోటీలలో గజ్వేల్ విద్యార్థి సత్తా

**ప్రజాపక్షం/గజ్వేల్ :** జడ్పిహెచ్ఎస్ అర్ అండ్ ఆర్ కాలనీ ఉన్నత పాఠశాలలో పదవ తరగతి చదువుతున్న పవన్ భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బిఆర్ అంబేద్కర్ చిత్రపటం వేసి రాష్ట్ర స్థాయిలో ప్రథమ బహుమతితో పాటుగా జాతీయ స్థాయికి ఎంపికయ్యారు. అయితే ఒడిశాలోని భువనేశ్వర్ లో కెమెల్‌ఆర్ట్ కాంటెస్ట్ ఆధ్వర్యంలో ఈ నెల 25న నిర్వహించిన జాతీయ స్థాయి చిత్రలేఖన పోటీలో చక్కటి ప్రతిభ కనబరిచి జాతీయ స్థాయిలో తృతీయ స్థానం దక్కించుకున్నారు. ఈ క్రమంలో రూ 25 వేల నగదు బహుమతి, అవార్డు పొంది వెస్ట్ బెంగాల్ లో జరిగే కళారంబ్ పోటీలకు ఎంపిక అయ్యారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు కరీముద్దీన్, ఉపాధ్యాయ బృందం విద్యార్థిని అభినందించారు. మరింత ఉన్నత స్థానానికి ఎదగాలని ఆకాంక్షించారు.

# మరో ఆధ్యాత్మిక కేంద్రంగా గూడురు శ్రీగురుపీఠం



**ప్రజాపక్షం/శివ్వంపేట :** మరో ఆధ్యాత్మిక కేంద్రంగా విరాజిల్లుతొందని గూడురు శ్రీగురుపీఠంలో ట్రస్టు ఛైర్మన్, హైకోర్టు న్యాయవాది జిన్నారం పెద్దగౌని శివకుమార్‌గౌడ్, రమాదేవి దంపతులు అన్నారు. గురువారం మండల పరిధిలోని గూడురు శ్రీదత్తాత్రెయ మహాస్వామికి విశేషపూజలు, షిరిడిసాయిబాబాకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఉదయం సాయిబాబా అభిషేకం, విష్ణు సహస్రనామం, అనంతరం సాయినాథుడికి అభిషేకం, అష్టోత్తర అర్చనలు శ్రీగురుపీఠం ప్రధాన అర్చకులు శక్తితివారి , ఆశీష్ తివారి ఆధ్వర్యంలో కన్నుల పండవగా నిర్వహించారు. మంగళహారతి, మద్యాహ్న హారతి, సాయంత్రం దూప్ హారతి, రాత్రి షేజ్ హారతి చేశారు. దర్శనానికి విచ్చేసిన భక్తులకు అన్నదానం చేశారు. ఈ కార్యక్రమంలో జిన్నారం పెద్దగౌని సూర్యంకుమార్‌గౌడ్, జిన్నారం స్వరాజ్యలక్ష్మి శ్రీనివాస్‌గౌడ్, రాజ్యం భిక్షపతియాదవ్, భీమ్లతండా సర్పంచ్ లక్ష్మి దుర్గ్యనాయక్, కుమ్మరి వీరస్వామి, కిషన్‌నాయక్, స్వామివారి సేవకులు కొంతాన్‌పల్లి సత్యనారాయణగౌడ్, విశ్వ శ్రీలా చాంబర్స్ సిబ్బంది, గ్రామస్థులు తదితరులు ఉన్నారు.

# కల్యాణోత్సవ పత్రిక విడుదల



**ప్రజాపక్షం/రామాయంపేట:** పట్టణంలోని పెద్దమ్మ దేవాలయ వార్శికోత్సవ ఉత్సవాలు మార్చి 13 నుండి 14వరకు కొనసాగుతాయని ఆలయకమిటీ తెలిపింది. గురువారం పెద్దమ్మ దేవాలయం వద్ద అమ్మవారి కల్యాణోత్సవ పత్రికను ముదిరాజ్ సంఘం నాయకులు విడుదల చేశారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ మార్చి 13న ఉదయం పెద్దమ్మపెద్దిరాజుల కల్యాణోత్సవం, బోనాల ఊరేగింపు, మిద్దె రామాగౌడ్ శిష్య బృందం కనగర్త శంకర్ అద్వర్యంలో ఒగ్గుకథ కార్యక్రమాలు, 14న పెద్దమ్మ దేవాలయం వద్ద ఒగ్గుకథ, అన్న ప్రసాద వితరణ కార్యక్రమాలు, సాయంత్రం సత్యబోనం, బండ్ల ఊరేగింపు కార్యక్రమాలు కొనసాగుతాయని ముదిరాజ్ సంఘం అధ్యక్షులు గుడాల లింగం తెలిపారు. ఈకార్యక్రమంలో కౌన్సిలర్ దేవుని రంజిత్, నాయకులు పోచమ్మల సిద్దరాములు, అబ్రబోయిన గంగారాం, దేవుని రవి, సార్గు బాగయ్య, చిలుక ఎల్లయ్య, రెడ్డమైన స్వామి, చిలుక రమాకాంత్, పోచమ్మల కిషన్, పోచమ్మల మహేష్, బండి సత్యనారాయణ, సార్గు భూమయ్య, పోచమ్మల నారాయణ, పోచమ్మల బాలకిషన్‌తో పాటు తదితరులు పాల్గొన్నారు.

## భక్తిశ్రద్ధలతో పోచమ్మ అమ్మవారి విగ్రహ ప్రతిష్ఠ



**ప్రజాపక్షం / కాగజ్ నగర్ :** మోసం గ్రామంలో గ్రామ దేవత పోచమ్మ అమ్మవారి విగ్రహ ప్రాణప్రతిష్ఠ మహోత్సవం భక్తిశ్రద్ధల మధ్య అత్యంత ఘనంగా జరిగింది. కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా కాగజ్ నగర్ మండలంలోని మోసం గ్రామంలో పురోహితులు వేద మంత్రోచ్చారణల మధ్య శాస్త్రోక్తంగా ప్రత్యేక పూజలు, హోమాలు నిర్వహించి విగ్రహ ప్రతిష్ఠాపన కార్యక్రమాన్ని పూర్తి చేశారు. ఈ వేడుకలకు మాజీ ఎంఎల్ఏ కోనేరు కోనప్ప, రమాదేవి దంపతులు ముఖ్య అతిథులుగా హాజరై అమ్మవారికి పట్టువస్త్రాలు సమర్పించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామ ప్రజలందరూ సుఖసంతోషాలతో ఉండాలని, గ్రామంలో శాంతి సౌభ్రాతృత్వాలు విరాజిల్లాలని అమ్మవారిని ప్రార్థించినట్లు తెలిపారు. విగ్రహ ప్రతిష్ఠా కార్యక్రమంతో గ్రామంలో ఆధ్యాత్మిక వాతావరణం నెలకొంది. భక్తుల జైజైకారాలతో వీధులు మార్మోగాయి. పూజా కార్యక్రమాల అనంతరం భక్తులకు అన్నదాన ప్రసాద వితరణ చేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ భీమన్ కార్ పద్మ, వసంత్ రావు, ఉప సర్పంచ్ రోహిణి పుష్పలత, రామయ్య, మాజీ సర్పంచ్ కునుషోత్ శ్రీనివాస్, మాజీ ఉప సర్పంచ్ రౌతు సంతోష్, వార్డు సభ్యులు అంబిలపు గురు, కునుషోత్ దేవయ్య, రమేష్, సత్యన్న, పిప్పిరె పురుషోత్తం, రాజేందర్ పాల్గొన్నారు.

## డ్రైవర్లకు కంటి పరీక్షల నిర్వహణ సద్వినియోగం చేసుకోండి ఎస్ఐ అశోక్

**ప్రజాపక్షం/లోకేశ్వరం :** పోలీస్ స్టేషన్ పరిధిలోని ఆటో డ్రైవర్లకు,హెవీ వెహికల్ డ్రైవర్లకు లోకేశ్వరం మండలంలోని డ్రైవర్లుకు తేది 27022026 నాడు ఉదయం 10.30 గంటలకు ముధోల్ పోలీస్ స్టేషన్లో ఉచిత కంటి చూపు పరీక్ష,అద్దాల పంపిణీ కార్యక్రమం కలదు ఇట్టి కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా నిర్మల్ ఎస్పీ హాజరవుతారు.కావున ఇట్టి సదవకాశాన్ని మండల డ్రైవర్లు ఉపయోగించుకొని వాహనాలు నడుపు హెవీ డ్రైవర్లు,ఆటో డ్రైవర్లు వారి యొక్క కంటి పరీక్షలు చూపించుకోవాలని తెలిపారు.

## హమాలీ కార్మికులకు కూలీ రేట్లు పెంచాలి

**ప్రజాపక్షం/దస్తురాబాద్ :** హమాలీ కార్మికుల సమస్యలను పరిష్కరించి,కూలీ రేట్లు పెంచాలని సిఐటియు జిల్లా కార్యదర్శి బొమ్మెన సురేశ్ డిమాండ్ చేశారు.గురువారం కడెం మండల కేంద్రంలో జరిగిన హమాలీలకు ఒకే రకమైన రేట్లు ఉండాలని,ఎరువుల బస్తా లోడింగ్అన్ లోడింగ్‌కు రూ.15 చెల్లించాలని కోరారు.ప్రభుత్వం వెంటనే వెల్ఫేర్ బోర్డు ఏర్పాటు చేసి,కార్మికులకు రూ.6 వేల పెన్షన్ అందించాలని,లేనిపక్షంలో పెద్ద ఎత్తున ఆందోళనలు చేస్తామని హెచ్చరించారు.అనంతరం కడెం మండల నూతన హమాలీ కమిటీని ఎన్నుకున్నారు.

## రాష్ట్ర స్థాయి కిక్ బాక్సింగ్ పోటీల్లో మంచిర్యాల విద్యార్థుల సత్తా

### మరుపాక శ్రీలత, జిల్లా కిక్ బాక్సింగ్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి




**ప్రజాపక్షం / మంచిర్యాల టౌన్ :** హైదరాబాద్ గచ్చిబౌలి స్టేడియంలో ఈ నెల 19 నుండి 21 వరకు నిర్వహించిన రెండో ఎడిషన్ సిఎం కప్ కిక్ బాక్సింగ్ పోటీల్లో మంచిర్యాల జిల్లా విద్యార్థులు అద్భుత ప్రతిభ కనబరిచారు. రాష్ట్ర స్థాయి పోటీల్లో పాల్గొన్న జిల్లా క్రీడాకారులు తమ సత్తా చాటి పతకాల పంట పండించారని మంచిర్యాల జిల్లా కిక్ బాక్సింగ్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి మరుపాక శ్రీలత తెలిపారు. జిల్లా పేరు ప్రఖ్యాతలను రాష్ట్ర స్థాయిలో చాటిన క్రీడాకారులను పలువురు అభినందించారు. పోటీల్లో ప్రతిభ చూపిన క్రీడాకారుల్లో ఐ. హర్షిత బంగారు పతకం సాధించగా, ఎం. రిహన్స్ రజత పతకం కైవసం చేసుకున్నారు. మాన్వి కాంస్య పతకాలు సాధించి జిల్లాకు గర్వకారణంగా నిలిచారు. పట్టుదలతో శ్రమించి పతకాలు సాధించిన క్రీడాకారులను జిల్లా యువజన క్రీడల అధికారి (డివైఎస్ఓ) హనుమంత్ రెడ్డి, కిక్ బాక్సింగ్ జిల్లా అధ్యక్షుడు సుధమల్ల హరికృష్ణ ప్రత్యేకంగా అభినందించారు. తెలంగాణ కిక్ బాక్సింగ్ అసోసియేషన్ అధ్యక్ష, కార్యదర్శులు రామాంజనేయులు, మహిపాల్ తో పాటు సంబంధిత పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, తల్లిదండ్రులు విజేతలకు శుభాకాంక్షలు తెలిపారు.

## ఒకే భవనంలో రెండు విద్యాసంస్థలా?

### విద్యార్థి జన సమితి జిల్లా అధ్యక్షుడు బచ్చలి ప్రవీణ్ కుమార్



**ప్రజాపక్షం / మంచిర్యాల టౌన్ :** మంచిర్యాల జిల్లా కేంద్రంలో ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా ఒకే భవనంలో రెండు వేర్వేరు విద్యాసంస్థలు నిర్వహిస్తున్నారని, వాటిపై తక్షణమే తనిఖీలు చేపట్టి సీజ్ చేయాలని విద్యార్థి జన సమితి జిల్లా అధ్యక్షుడు బచ్చలి ప్రవీణ్ కుమార్ డిమాండ్ చేశారు. ఈ మేరకు గురువారం జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి (డిఎంహెచ్ఒ) కి ఫిర్యాదు చేశారు. బైపాస్ రోడ్డులోని తెలంగాణ తల్లి విగ్రహం సమీపంలో సూర్య తేజ పారామెడికల్ ఇన్స్టిట్యూట్, లక్ష్మి నర్సింగ్ స్కూల్ అనే రెండు సంస్థలు ఒకే ప్రాంగణంలో కొనసాగుతుండటంపై ఆయన అభ్యంతరం వ్యక్తం చేశారు. నిబంధనల ప్రకారం పారామెడికల్, నర్సింగ్ కళాశాలలకు వేర్వేరు భవనాలు, మౌలిక సదుపాయాలు, ల్యాబ్‌లు, అగ్నిమాపక భద్రతా ప్రమాణాలు ఉండాలని ప్రవీణ్ కుమార్ పేర్కొన్నారు. ఒకే భవనంలో రెండు సంస్థలు నడపడం విద్యా నియంత్రణ మార్గదర్శకాలకు విరుద్ధమని, వీటికి అసలు అనుమతులు ఉన్నాయా అన్న సందేహం కలుగుతోందని ఆవేదన వ్యక్తం చేశారు. సరైన శిక్షణ లేని వ్యక్తులు వైద్య రంగంలోకి రావడం ప్రజారోగ్యానికి ప్రమాదకరమని హెచ్చరించారు. అధికారులు స్పందించి విచారణ జరిపి సదరు సంస్థల గుర్తింపు రద్దు చేయాలని, లేనిపక్షంలో ఉన్నతాధికారులు మరియు న్యాయస్థానాలను ఆశ్రయిస్తామని స్పష్టం చేశారు. ఈ ఫిర్యాదు ప్రతులను జిల్లా కలెక్టర్ తో పాటు సంబంధిత విభాగాల డైరెక్టర్లకు పంపినట్లు ఆయన తెలిపారు.

# నీతి ఆయోగ్ నిధులు ఏమాయే?

### తిర్యాని అభివృద్ధిపై పారదర్శకత కరువు

**ప్రజాపక్షం / తిర్యాని :** మారుమూల గిరిజన ప్రాంతమైన తిర్యాని మండల అభివృద్ధిపై నీతి ఆయోగ్ ప్రత్యేక దృష్టి సారించిందని గతంలో వెలువడిన ప్రకటనలు కేవలం కాగితాలకే పరిమితమయ్యాయనే విమర్శలు వ్యక్తమవుతున్నాయి. కేంద్ర స్థాయి సంస్థ ద్వారా భారీగా నిధులు కేటాయిస్తున్నట్లు ప్రచారం జరుగుతున్నా, క్షేత్రస్థాయిలో పరిస్థితులు మాత్రం గతాన్ని తలపిస్తున్నాయి. రహదారులు, తాగునీరు, వైద్యం వంటి కనీస మౌలిక సదుపాయాల కోసం స్థానిక ప్రజలు దశాబ్దాలుగా ఎదురుచూడాల్సిన దుస్థితి నెలకొంది.

### అసంపూర్తి పనులు.. అవస్థల బాట

మండల కేంద్రం నుంచి జిల్లా కేంద్రానికి వెళ్లే ప్రధాన రహదారి పనులు మధ్యలోనే నిలిచిపోవడం గిరిజనుల పాలిట శాపంగా మారింది. రహదారి విస్తరణ పూర్తి కాకపోవడంతో ప్రయాణికులు నిత్యం ప్రమాదపు అంచున ప్రయాణిస్తున్నారు. వర్షాకాలం వస్తే ఈ మార్గం బురదమయంగా మారి రాకపోకలు పూర్తిగా నిలిచిపోతున్నాయి. భవనాల నిర్మాణం మాత్రమే అభివృద్ధి కాదని, నాణ్యమైన రోడ్లు, రవాణా సౌకర్యం కల్పించాలని ప్రజలు డిమాండ్ చేస్తున్నారు.

### అందని వైద్యం.. తీరని దాహం

మండలంలోని అనేక గ్రామాల్లో నేటికీ సురక్షిత తాగునీరు అందని ద్రాక్షగానే మిగిలింది. నిధుల కేటాయింపులు జరుగుతున్నా గ్రామాలకు శాశ్వత తాగునీటి సౌకర్యం కల్పించడంలో అధికారులు విఫలమయ్యారనే ఆరోపణలు ఉన్నాయి. మరోవైపు ప్రభుత్వ ఆసుపత్రుల్లో సరిపడా వైద్య సిబ్బంది, మందులు లేకపోవడంతో చిన్నపాటి అత్యవసర పరిస్థితి తలెత్తినా జిల్లా కేంద్రానికి పరుగులు తీయాల్సి వస్తోంది. వైద్య సేవల నాణ్యత పెంచకుండా నిధులు ఎక్కడ ఖర్చు చేస్తున్నారని స్థానికులు ప్రశ్నిస్తున్నారు.

### పారదర్శకత ఏదీ?

ప్రతి ఆరు నెలలకు ఒకసారి అభివృద్ధి పనులపై సమీక్షా సమావేశాలు నిర్వహిస్తున్నా, నిధుల వినియోగంపై స్పష్టమైన సమాచారం బయటకు రావడం లేదు. ఏ పనికి ఎంత నిధులు కేటాయించారు, ప్రస్తుతం ఆ పనుల పురోగతి ఏమిటనే అంశాలను బహిర్గతం చేయాలని ప్రజలు కోరుతున్నారు. కేటాయించిన కోట్లాది రూపాయల నిధులు నిజంగా ప్రజల జీవితాల్లో మార్పు తీసుకురావాలంటే అధికారులు పారదర్శకతతో వ్యవహరించి, నిలిచిపోయిన పనులను వెంటనే పూర్తి చేయాలని గిరిజన సంఘాలు డిమాండ్ చేస్తున్నాయి.

## ఏకాగ్రతతో పరీక్షలు రాస్తే విజయం

### మోటివేటర్ మద్దివేని అర్జున్

**ప్రజాపక్షం / కాసిపేట :** పదవ తరగతి విద్యార్థులు ఏకాగ్రత, పట్టుదలతో పరీక్షలు రాస్తే తప్పకుండా విజయం సాధించవచ్చని మోటివేటర్ మద్దివేని అర్జున్ అన్నారు. కాసిపేట మండల కేంద్రంలోని దేవపూర్ పంచాయతీ పరిధిలో గల గిరిజన బాలికల పాఠశాలలో గురువారం సామాజిక చైతన్య వేదిక ఆధ్వర్యంలో జడ్‌పిహెచ్ఎస్, ఆశ్రమ పాఠశాల విద్యార్థినులకు అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు సమయాన్ని సద్వినియోగం చేసుకోవాలని, పరీక్షలంటే భయం విడనాడాలని సూచించారు. చదువులో వాయిదాల పద్ధతి మానుకొని ప్రణాళికాబద్ధంగా చదివితే మంచి ఫలితాలు వస్తాయని మెలకువలు బోధించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన దేవపూర్ సర్పంచ్ రాందాస్ మాట్లాడుతూ విద్యార్థులు వంద శాతం మార్కులతో ఉత్తీర్ణత సాధించి తల్లిదండ్రులకు, ఉపాధ్యాయులకు మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు.మోటివేటర్ మద్దివేని అర్జున్, రొడ్డ గోపాల్, సర్పంచ్ రాందాస్, ఆదివాసీ నాయకపోడు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కొమ్ముల బాపు, మద్దినేని చిన్న భీమయ్య పాల్గొన్నారు.

## అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడితే కఠిన చర్యలు

### రెబ్బెన సిఐ సంజయ్ కుమార్



**ప్రజాపక్షం / తిర్యాణి :** తిర్యాణి మండలం ఎడులపాడు గ్రామంలో రెబ్బెన సిఐ సంజయ్ కుమార్ ఆధ్వర్యంలో గురువారం పోలీసులు ఆకస్మికంగా కార్డన్ సెర్చ్ నిర్వహించారు. ఈ సందర్భంగా సిఐ మాట్లాడుతూ అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడితే కఠిన చర్యలు తప్పవని స్పష్టం చేశారు. ఇటీవల ప్రాంతంలో అనుమానాస్పద కార్యకలాపాలపై సమాచారం అందడంతో ప్రత్యేక బృందాలు గ్రామాన్ని ముట్టడించి తనిఖీలు చేపట్టడం జరిగిందన్నారు. ప్రధాన రహదారులు, వీధులు, ఖాళీ ప్రదేశాల్లో విస్తృతంగా సోదాలు నిర్వహించి అనుమానితుల వివరాలు సేకరించి, సరైన పత్రాలు లేని పలు ద్విచక్ర వాహనాలను స్వాధీనం చేసుకుని పోలీస్ స్టేషన్‌కు తరలించడం జరుగుతుందన్నారు. గ్రామంలో గంజాయి, మద్యం అక్రమ రవాణా, జూదం వంటివి సహించబోమని, శాంతిభద్రతల పరిరక్షణకు ప్రజలు సహకరించాలని కోరారు. ఏదైనా అనుమానాస్పద ఘటనలు గమనిస్తే వెంటనే పోలీసులకు సమాచారం ఇవ్వాలని, వివరాలు గోప్యంగా ఉంచుతామని భరోసా ఇచ్చారు. ఈ తనిఖీల్లో తిర్యాణి ఎస్ఐ, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## ప్రమాదకరంగా విద్యుత్ తీగలు

### అధికారుల నిర్లక్ష్యంపై ఆందోళన



**ప్రజాపక్షం / పెంచికల్ పేట్ :** పెంచికల్ పేట్ గ్రామ పంచాయతీ పరిధిలో ప్రమాదకరంగా కిందకు వేలాడుతున్న విద్యుత్ తీగలు, వంగిన స్తంభాలు ప్రజలను భయాందోళనలకు గురిచేస్తున్నాయి. ప్రధాన వీధులు, కాలనీల్లో తీగలు తక్కువ ఎత్తులో ఉండటంతో ఎప్పుడైనా ప్రమాదం సంభవించే అవకాశం ఉందని గ్రామస్థులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. గ్రామ సర్పంచ్ పలుమార్లు విద్యుత్ శాఖ అధికారులకు విన్నవించినప్పటికీ ఇప్పటివరకు తగిన చర్యలు తీసుకోలేదని ఆరోపణలు వినిపిస్తున్నాయి. సమస్య తీవ్రతను దృష్టిలో ఉంచుకుని నూతన స్తంభాల ఏర్పాటు, పాడైన తీగల మార్పిడి చేయాలని కోరినా స్పందన లేదని తెలిపారు. వర్షాకాలంలో తడిసిన రోడ్లపై తీగలు తక్కువ ఎత్తులో ఉండటం వల్ల విద్యుత్ షాక్ ప్రమాదం పెరిగిందని గ్రామస్థులు ఆందోళన చెందుతున్నారు. పాఠశాలలకు వెళ్లే విద్యార్థులు, వృద్ధులు, రైతులు ఈ మార్గాల్లోనే సంచరిస్తుండటంతో పరిస్థితి మరింత క్లిష్టంగా మారింది. ఇప్పటికైనా అధికారులు గ్రామాన్ని సందర్శించి ప్రమాదకర పరిస్థితులను అంచనా వేసి, తక్షణమే మరమ్మతులు చేపట్టాలని గ్రామ ప్రజలు డిమాండ్ చేస్తున్నారు. ఏదైనా అనర్థం జరిగితే బాధ్యత ఎవరిదని వారు ప్రశ్నిస్తున్నారు.

## మురికి కాలువలో పడ్డ గోవు..

### గంటపాటు శ్రమించి కాపాడిన మున్సిపల్ సిబ్బంది

**ప్రజాపక్షం/నిర్మల్ టౌన్ :** నిర్మల్ పట్టణంలో మానవత్వం చాటుకున్న సంఘటన గురువారం చోటు చేసుకుంది.పట్టణంలోని 13వ వార్డు రవి నగర్ ప్రాంతంలో ఒక గోవు ప్రమాదవశాత్తు మురికి కాలువలో పడిపోయింది.కాలువ లోతుగా ఉండటంతోన అవు బయటకు రావడానికి తీవ్రంగా ప్రయత్నించినప్పటికీ ఫలితం లేకపోయింది.బురదలో కూరుకుపోయి ఇబ్బంది పడుతున్న గోవును గమనించిన స్థానికులు వెంటనే వార్డు కౌన్సిలర్ ధర్మాజీ రమ్య ఈశ్వర్‌లకు సమాచారం అందించారు.సమాచారం అందుకున్న వెంటనే కౌన్సిలర్ దంపతులు సంఘటనా స్థలానికి చేరుకున్నారు.వారు మున్సిపల్ కార్మికులను,స్థానికులను సమన్వయం చేసి రక్షణ చర్యలు చేపట్టారు.